నేటి నిజం

తెలుగు దినపత్రిక

E-mail : netinijam93@gmail.com

website:www.netinijam.com

ఛత్తీస్‌గఢ్‌లో ఎదురుకాల్పులు.. మావోయిస్టు మృతి

రాయ్‌పూర్, డిసెంబర్ 20: బీజాపూర్ జిల్లా అటవీ ప్రాంతంలో పోలీసు బలగాలు, మావోయిస్టులకు మధ్య మంగళవారం ఉదయం ఎదురుకాల్పులు సంభవించాయి. తీమేనార్, పోరేవాడ అటవీ ప్రాంతంలో జరిగిన ఎదురుకాల్పుల్లో ఒక మావోయిస్టు మృతి చెందాడు. ఘటనాస్థలిలో ఆయుధాలు, పేలుడు పదార్థాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మావోయిస్టుల కదలికలతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఆ ఏరియాలో మావోయిస్టుల కోసం పోలీసులు కూంబింగ్ కొనసాగిస్తున్నారు.

హైదరాబాద్ బుధవారం 21-12-2022 RNI No.52865/93·Postal No\.H/SD/258/2021-2023 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :29 సంచిక: 104 పేజీలు:6 వెల: రూ.1/-

మంత్రి మల్లారెడ్డికి సిఎం కెసిఆర్ క్లాసు

-దెబ్బకు దిగివచ్చిన మంత్రి మల్లారెడ్డి.. ఎమ్మెల్యేలతో రాజీ

హైదరాబాద్ డిసెంబర్ 20 (ఎక్స్ ప్రెస్ న్యూస్);బీఆర్ఎస్ లో అసమ్మతి సెగను చల్లార్చేందుకు అటు కేసీఆర్.. ఇటు మంత్రి మల్లారెడ్డి నడుం బిగించారు. ఎమ్మెల్యేల అసమ్మతి రాగంతో కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి దిగివచ్చాడు. తమది క్రమశిక్షణ గల పార్టీని ఇంటి సమస్యని త్వరలో పరిష్కరించుకుంటామని చెప్పాను. తాను ఎవరితోనూ విభేదాలు పెట్టుకునే రకం కాదన్నారు. మా మధ్య సమస్యలు లేవని.. తానే ఎమ్మెల్యేల ఇంటికి వెళతానని.. వారితో మాట్లాడుతానని తెలిపారు.తాను గాంధేయవాదిని అని.. తమ ఇంటి సమస్య.. మీడియానే ఎక్కువగా చూపిస్తోందని మల్లారెడ్డి అన్నారు. పదవులు కేసీఆర్ కేటీఆర్ ఇస్తారని.. తాను కాదని తెలిపారు. అవసరమైతే ఎమ్మెల్యేలను అందరినీ తమ ఇంటికి ఆహ్వానిస్తానని మల్లారెడ్డి వివరించారు.నిన్న హైదరాబాద్ శివారు మేడ్చల్ జిల్లా ఎమ్మెల్యేలు బరెస్ట్ అయ్యారు. ఏకంగా కేసీఆర్ కు వ్యతిరేకంగా మీటింగ్ పెట్టి మంత్రి మల్లారెడ్డి ఆధిపత్యాన్ని సహించమని తొలగించాలని తిరుగుబావుటా ఎగరవేశారు. మేడ్చల్ జిల్లాకు చెందిన ఐదుగురు ఎమ్మెల్యేలు మైనంపల్లి హన్మంతరావు ఇంట్లో సమావేశం కావడం బీఆర్ఎస్ లో చర్చనీయాంశమైంది. ఇక అన్ని జిల్లాల్లోనూ టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఇలా గుంభనంగా ఉన్నారని తెలుస్తోంది.ఇన్నాళ్లు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేసీఆర్ మాట జవదాటేవారుకాదు.. ఆయనంటే భయం భక్తి ప్రదర్శించేవారు. కానీ కేసీఆర్ నియమించిన మంత్రికి వ్యతిరేకంగా బాహాటంగా మీడియా ముందుకు ఎక్కడం నిజంగానే కేసీఆర్ కు మింగుడుపడని విధంగా ఉంది.ఈ వ్యవహారాన్ని తేలుస్తారా? అని కేసీఆర్ వద్దకు వెళితే అది వేరేలా ఉండేది. కానీ మీడియా ముఖంగా ఈ అసమ్మతి రాజేయడంతో ఇక బీఆర్ఎస్ లో కేసీఆర్ పై తిరుగుబాటుగానే చెప్పొచ్చు. ఇది అంతిమంగా మరింత మంది గళమెత్తడానికి ఆస్కారం ఇచ్చినట్టు అవుతుంది.తమకు నామినేటెడ్ పదవులు ఇవ్వకుండా.. ఎమ్మెల్యేలు చెప్పిన పనులు చేయవద్దంటూ మంత్రి మల్లారెడ్డి కలెక్టర్ ను అధికారులను ఆదేశించడంపై ఐదుగురు ఎమ్మెల్యేలు భగ్గుమన్నారు. దీంతో వీరిదెబ్బకు మల్లారెడ్డి దిగివచ్చాడు. అందరు ఎమ్మెల్యేలను కలిసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని.. అందరినీ కలుపుకొని పోతానన్నారు. మంత్రి వ్యవహారశైలిపై సీఎం వద్దకు వెళ్లేందుకు వీరు సిద్ధమైనట్లు సమాచారం. మరి బీఆర్ఎస్ కప్పులో ఈ తుఫాన్ ఎల్లా చల్లారుతుందో చూడాలి.

నేటి నుంచి గర్భిణులకు న్యూట్రిషన్ కిట్ల పంపిణీ

హైదరాబాద్, డిసెంబర్ 20:మహిళల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తున్న తెలంగాణ ప్రభుత్వం.. గర్భిణుల కోసం కేసీఆర్ కిట్లను అందించనున్నది. పథకాన్ని ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది.

బుధవారం నుంచి గర్భిణులకు న్యూట్రిషన్ కిట్లను అందజేయనుండగా.. కామారెడ్డి నుంచి వర్చువల్‌గా మంత్రి హరీశ్‌రావు ప్రారంభించనున్నారు. గర్భిణుల్లో పోషకాహార లోపం నివారణకు కేసీఆర్ న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేయనున్నారు. ప్రాథమికంగా తొమ్మిది జిల్లాల్లో గర్భిణులకు ప్రభుత్వం పంపిణీ చేయనున్నది. న్యూట్రిషన్ కిట్ల కోసం రూ.50కోట్లు ప్రభుత్వం ఖర్చు చేస్తున్నది.

మొదట తొమ్మిది జిల్లాల్లో గర్భిణులకు కేసీఆర్ కిట్లను పంపిణీ ప్రభుత్వం పంపిణీ చేయనున్నది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, భద్రాద్రి, ములుగు, భూపాలపల్లి, వికారాబాద్, నాగర్ కర్నూల్, గద్వాల, కొత్తగూడెం జిల్లాల్లో కిట్లు పంపిణీ చేయనున్నారు. ఆయా కార్యక్రమాల్లో గర్భిణుల్లో రక్తహీనత, పోషకాహార లోపాన్ని నివారించడంతో పాటు మాతా, శిశు మరణాల నివారణ కోసం ప్రభుత్వం కేసీఆర్ న్యూట్రిషన్ కిట్లను ప్రవేశపెట్టింది. ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజ లవణాలతో కూడిన న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేయనున్నది.

16 నుంచి 24వారాలు (రెండో త్రైమాసికం), 27 నుంచి 24 వారాలు (మూడో త్రైమాసికం) ఉన్న గర్భిణులు కిట్‌కు అర్హులని అధికారులు పేర్కొన్నారు. ఒక్కో కిట్ రూ.2 వేల వరకు ఉంటుందని చెప్పారు. ఇందులో ఆరకిలో నెయ్యి. కిలో ఖర్జూర పండ్లు, ఒక్కొక్కటి కిలో చొప్పున రెండు హార్లిక్స్ బాటిల్స్, ఇతర పోషక పదార్థాలు ఉండనున్నాయి.

రంగంలోకి దిగిన ట్రబుల్ షూటర్..కాంగ్రెస్ నేతల బుజ్జగింపు

హైదరాబాద్ డిసెంబర్ 20 (ఎక్స్ ప్రెస్ న్యూస్);మొత్తానికి తెలంగాణ కాంగ్రెస్ నేతలను దారిలో పెట్టేందుకు ఆ పార్టీ కీలక నేత దిగ్విజయ్ సింగ్‌కు అధిష్టానం బాధ్యతలను అప్పగించిన విషయం తెలిసిందే. వెంటనే దిగ్విజయ్ సింగ్ కూడా రంగంలోకి దిగారు. నేరుగా నేతలకు ఫోన్ చేసి మాట్లాడుతున్నారు. ముందుగా నేటి సాయంత్రం జరగాల్సిన మీటింగ్‌ను క్యాన్సిల్ చేయమని దిగ్విజయ్ సూచించినట్టు తెలుస్తోంది. ఈ క్రమంలోనే సీనియర్లు నేటి సాయంత్రం జరగాల్సిన తమ సమావేశాన్ని వాయిదా వేసుకున్నారు. ముఖ్యంగా దిగ్విజయ్‌కు తెలంగాణ, ఏపీ రాష్ట్రాలపై మంచి పట్టుంది. నేతల బలాబలాలు ఆయనకు చాలా బాగా తెలుసు కాబట్టి అధిష్టానం తెలంగాణ ట్రబుల్ షూటర్‌గా ఆయన్ను రంగంలోకి దింపింది.

చరిత్రలో నేటినిజం



(డిసెంబర్ 21 సద్గురు శివానందమూర్తి జయంతి...) -రాధశ్రీ సెల్:9494481210

మీ ఆశీస్సులు ఉంటే.. కేసీఆర్‌ను ఎవరూ ఏమీ చేయలేరు : మంత్రి కేటీఆర్

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 20 (నేటినిజం ప్రతినిధి): ప్రతిపక్షాలు పొద్దున లేస్తే కేసీఆర్‌ను తిట్టడమే పనిగా పెట్టుకున్నాయి.. వారు శాపనార్థాలు పెడితే.. మీరే కాపాడాలి. మీ ఆశీస్సులు ఉంటే.. కేసీఆర్‌ను ఎవరూ ఏమీ చేయలేరని ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు.

వేములవాడ నియోజకవర్గ పరిధిలోని రుద్రంగిలో రూ.3 కోట్ల 50 లక్షలతో నూతనంగా నిర్మించిన కేజీబీవీని మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో కేటీఆర్ ప్రసంగించారు.

వేములవాడ ఎమ్మెల్యే రమేష్ బాబు నేతృత్వంలో ఈ నియోజకవర్గం బ్రహ్మాండంగా అభివృద్ధి బాటలో ముందుకు పోతుందన్నారు. రుద్రంగి ప్రాంతం ఒకనాడు తీవ్రవాదానికి చిరునామాగా ఉన్న ఈ ప్రాంతం .. స్వరాష్ట్రం వచ్చాక రుద్రంగి గ్రామం ఈ రోజు మండల కేంద్రంగా మారడమే కాకుండా అభివృద్ధిలో కూడా ముందు ఉంటుందన్నారు. రుద్రంగిలో కావలసిన మౌలిక వసతి సదుపాయాలను వెంటనే సమకూరుస్తూ కలెక్టర్‌ను నిధులు మంజూరు చేయాలని ఆదేశిస్తున్నానని తెలిపారు. సంక్రాంతి తర్వాత తాను ఎమ్మెల్యేతో వచ్చి అభివృద్ధి పనుల్లో పాలుపంచుకుంటానని పేర్కొన్నారు. బండ మీది బడికి అవసరమైన మౌలిక వసతులు కూడా కల్పించే విధంగా ఆదేశాలు ఇస్తున్నానని తెలిపారు.

ఆసరా పెన్షన్లు, రైతులకు రైతుబంధు, రైతుబీమా, 24 గంటల ఉచిత విద్యుత్ వంటి పథకాలు ఇతర రాష్ట్రాల్లో అమలు కావడం లేదు. ఈ పథకాల అమలును చూసి మహారాష్ట్రలోని 14 గ్రామాల సర్పంచ్‌లు, ప్రజలు తమను తెలంగాణలో కలుపుకోవాలని సీఎం కేసీఆర్‌ను కోరుతున్నారు. మహబూబ్‌నగర్ జిల్లా అవతల ఉన్న కర్ణాటకలోని రాయిచూర్ ప్రజలు కూడా తెలంగాణలో కలపాలని కోరుతున్నారు. అక్కడి ఎమ్మెల్యే.. కర్ణాటక మంత్రి ముందే మమ్మల్ని కూడా తెలంగాణలో కలుపుకోమని అడుగుతున్నారని గుర్తు చేశారు.

మన రాష్ట్రంలో 2014లో పెన్షన్లు 26 లక్షల మందికి వస్తే.. ఇప్పుడు రూ. 2 వేల పెన్షన్ 46 లక్షలు మందికి వస్తుందని తెలిపారు.

గతంలో రూ. 65 వేల కోట్లు 66 లక్షల మంది రైతులకు రైతుబంధు కింద ఇచ్చాం. ఇప్పుడు ఈ నెల 28 నుంచి రూ. 7600 కోట్లు మళ్లీ రైతుబంధు కింద ఇవ్వబోతున్నామని తెలిపారు. ఇంటింటికి తాగునీరు అందిస్తూ ఆడపిల్లలకు కష్టం లేకుండా చేశాం. చాతనైతే దమ్ముంటే మా కంటే రెండు మంచి పనులు ఎక్కువ చేసి ప్రజల మనసులు గెలుచుకోవాలని ప్రతిపక్షాలకు కేటీఆర్ సూచించారు.

చైనా సరిహద్దులో ప్రళయ్ క్షిపణిని మోహరించనున్న భారత్

న్యూఢిల్లీ, డిసెంబర్ 20:చైనాతో కొనసాగుతున్న సరిహద్దు వివాదం మధ్య భారత సైన్యం వ్యూహాత్మక కార్యకలాపాల కోసం తొలిసారిగా బాలిస్టిక్ క్షిపణిని చేర్చబోతున్నది. ఎల్ఏసీ పై ప్రళయ్ బాలిస్టిక్ క్షిపణిని మోహరించాలని సైన్యం నిర్ణయించినట్లు పలు మీడియా సంస్థలు వెల్లడించాయి. ఈ క్షిపణి 150 నుంచి 500 కిలోమీటర్ల వరకు తన లక్ష్యాన్ని టార్గెట్ చేయగలదు. ఈ క్షిపణిని 2021 డిసెంబర్‌లో వరుసగా రెండు రోజుల్లో రెండుసార్లు విజయవంతంగా పరీక్షించారు. అప్పటి నుంచి భారత సైన్యం తన అమ్ములపొదిలో చేర్చుకునేందుకు ఆర్మీ ఎదురుచూస్తున్నది.

భారత్-చైనా సరిహద్దుల్లో ప్రళయ్ క్షిపణిని మోహరించే ప్రక్రియ ప్రారంభమైంది. వచ్చే వారం జరగనున్న ఉన్నత స్థాయి సమావేశంలో దీనికి ఆమోదం లభించే అవకాశం ఉన్నది. మన త్రివిధ దళాలు ప్రస్తుతం రాకెట్ ఫోర్స్‌ను తయారు చేసేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఈ పరిస్థితిలో ప్రళయ్ క్షిపణిని సరిహద్దులో మోహరించడం త్వరలోనే సాధ్యం కానున్నది.

ఈ రాకెట్ ఫోర్స్ నిర్మాణంలో దివంగత జనరల్ బిపిన్ రావత్ ఎంతో కృషి చేశారని నేవీ చీఫ్ అడ్మిరల్ ఆర్కే హరి కుమార్ చెప్పారు. సరిహద్దులో శత్రువులను ఎదుర్కోవడంలో ఈ రాకెట్ ఫోర్స్ ప్రత్యేకత కలిగి ఉంటుంది. ప్రళయ్ క్షిపణిలో సాలిడ్ ప్రొపెల్లెంట్ రాకెట్ మోటారు అమర్చబడి ఉంటుంది. క్షిపణి మార్గదర్శక వ్యవస్థలో అత్యాధునిక నావిగేషన్, ఇంటిగ్రేటెడ్ ఏవియానిక్స్ ఉన్నాయి. ప్రళయ్ క్షిపణి 1000

కిలోల బరువున్న పేలుడు పదార్థాన్ని మోసుకెళ్లగలదు. ఇంటర్‌సెప్టర్ క్షిపణులను ఛేదించగలిగే విధంగా ఈ క్షిపణిని అభివృద్ధి చేసినట్లు డీఆర్‌డీఓ వర్గాలు చెప్తున్నాయి. హోలోకాస్ట్ వేగాన్ని డీఆర్‌డీఓ ఇంకా వెల్లడించనప్పటికీ, ఈ క్షిపణి రాత్రి పూట కూడా శత్రువులను లక్ష్యంగా చేసుకుంటుందని మీడియా కథనాలు చెప్తున్నాయి.

రాష్ట్రాన్ని కాలుష్యరహిత తెలంగాణగా తీర్చిదిద్దాలి : మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

హైదరాబాద్,డిసెంబర్ 20:రాష్ట్రాన్ని కాలుష్య రహితంగా తీర్చిదిద్దేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ఆదేశించారు. కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో మంగళ వారం సమీక్ష నిర్వహించిన మంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు. మురుగు నీటి శుద్ధీకరణకు ఎస్టీపీలను, పారిశ్రామికవాడల్లోనూ కామన్ ఎఫ్లుయంట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లను నెలకొల్పి అంతర్జాతీయ స్థాయిలో కాలుష్య నియంత్రణ ప్రమాణాలు పాటించేలా చూడాలని తెలిపారు.

ముఖ్యమంత్రి కేసీఆర్ పర్యావరణ పరిరక్షణకు ఎంతో ప్రాధాన్యతనిస్తారని గుర్తు చేశారు. ప్రజల ప్రాణాలకు ముప్పుగా పరిణమించే పరిశ్రమల మూసివేతకు కూడా వెనుకడుగు వేయరాదని స్పష్టం చేశారు. అనుబంధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ మురుగునీటిని శుద్ధి చేసేలా నిరంతరం కృషి చేయాలన్నారు. పట్టణాలు, నగరాల్లోంచి వెలువడుతున్న మురుగు నీరు నేరుగా నదులు, కాలువల్లో కలువకుండా రూ. 3,866 కోట్ల వ్యయంతో మురుగు నీటిని శుద్ధి చేసేందుకు 31 ఎస్టీపీల నిర్మాణ పనులు ప్రారంభించామని అన్నారు.ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ పరిసర ప్రాంతంలో వాయు కాలుష్యానికి కారణమవుతున్న 12 స్టోన్ క్రషర్స్ సీజ్ చేసి జరిమానా విధించినట్లు వివరించారు. హైదరాబాద్ నగరంలో వాయు కాలుష్యాన్ని తగ్గించేందుకు ఇ-వెహికల్ ఫాలసీని ప్రవేశపెట్టడంతో పాటు పర్యావరణహిత వాహనాలను వాడేలా వాహనదారులను ప్రోత్సహించేందుకు సబ్సిడీ ఇస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ రజత్ కుమార్, పీసీబీ సీఈ రఘు, ఎస్ఈఎస్ డి.ప్రసాద్, ఎన్వీరాన్మెంటల్ ఇంజినీర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు .

పాత్యాంశంగా విద్యుత్ పరిరక్షణ : మంత్రి జగదీశ్ రెడ్డి

హైదరాబాద్, డిసెంబర్ 20: పాత్యాంశంగా విద్యుత్ పరిరక్షణను చేర్చే దిశగా చర్యలు తీసుకుంటున్నామని విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి అన్నారు. రెడ్కో ఆధ్వర్యంలో ఎనర్జీ కన్జర్వేషన్ అవార్డ్స్ 2022 ఘనంగా జరిగింది. విద్యుత్ పరిరక్షణకు కృషి చేసిన సంస్థలకు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి, రెడ్కో చైర్మన్ సతీష్ రెడ్డి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ సునీల్ శర్మ, జెన్కో, ట్రాన్స్ సీఎండీ ప్రభాకర్ రావు, ఎస్పీడీసీఎల్ సీఎండీ రఘుమారెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే భాస్కర్ రావు.. అవార్డులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ? విద్యుత్ పరిరక్షణను పాత్యాంశంగా చేర్చే దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. దీనిపై పాఠశాల విద్యాశాఖకు లేఖ రాయాలని స్పెషల్ చీఫ్ సెక్రటరీ సునీల్ శర్మకు సూచించినట్లు తెలిపారు. కాలుష్యం అనేది ఏ ఒక్కరి సమస్య కాదని.. మానవజాతి సమస్యగా మారిందన్నారు. థర్మల్ విద్యుత్తు ఉత్పత్తితో తీవ్రంగా కాలుష్యం అవుతోందని.. పునరుత్పాదక ఇంధనాన్ని వాడి కాలుష్య నివారణకు కృషి చేయాలన్నారు. విద్యుత్ అవసరం ఎంత ఉందో.. దుర్వినియోగాన్ని ఆపాల్సిన అవసరం కూడా అంతే ఉందని సూచించారు. ఉద్యమంలా కృషి చేస్తే తప్పా కాలుష్యాన్ని ఆపలేమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టి హరితహారం కార్యక్రమంతో రాష్ట్రంలో కాలుష్యం చాలా వరకు తగ్గిందన్నారు. ఇంధన పరిరక్షణకు సీఎం కేసీఆర్ చేస్తున్న కృషికి అవార్డు ఇవ్వాలన్నారు. రేపటి తరాలకు మంచి పర్యావరణాన్ని అందించాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలిపారు. ఇంధన పరిరక్షణ, కాలుష్యనియంత్రణకు రెడ్కో తీసుకుంటున్న చర్యలను అభినందించారు.

రెడ్కో చైర్మన్ వై.సతీష్ రెడ్డి మాట్లాడుతూ.. ఇంధనాన్ని డబ్బు లాగా పొదుపు చేసినప్పుడే విద్యుత్ పరిరక్షణ సాధ్యమవుతుంది.. ఇంధనాన్ని పొదుపు చేసి పర్యావరణాన్ని కాపాడకపోతే రెండు రకాల బిల్లులు చెల్లించాల్సి వస్తుందన్నారు. కరెంటును దుర్వినియోగం చేసినందుకు విద్యుత్ బిల్లు, కాలుష్యం వల్ల రోగాలు వస్తే హస్పిటల్ లో బిల్లులు చెల్లించాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన హరితహారం కార్యక్రమం ఎంతో స్ఫూర్తినిచ్చిందన్నారు. 2014 నుంచి ఇప్పటి వరకు 268 కోట్ల మొక్కలు నాటి రికార్డు దేశంలోనే నంబర్ వన్ గా నిలిచిందన్నారు. ప్రపంచంలోనే అత్యధిక పచ్చదనం ఉన్న ప్రపంచ స్థాయి నగరంగా హైదరాబాద్ గ్రీన్ సిటీ అవార్డు సొంతం చేసుకుందన్నారు. హైదరాబాద్ తో పాటు జిల్లాల్లోనూ ఎలక్ట్రిక్ వాహనాల చార్జింగ్ స్టేషన్ల సంఖ్య పెంచేందుకు కృషి చేస్తున్నామన్నారు.

స్పెషల్ చీఫ్ సెక్రటరీ సునీల్ శర్మ మాట్లాడుతూ.. ఎనర్జీ కన్జర్వేషన్ బిల్డింగ్ కోడ్ తో విద్యుత్ వినియోగం చాలావరకు తగ్గుతోందన్నారు. ఇఱఅని మున్సిపల్ చట్టంలో చేర్చిన మొదటి రాష్ట్రం మనదేనన్నారు. ఎల్ఈడీ స్ట్రీట్ లైట్లతో చాలా విద్యుత్ ఆదా అవుతోందన్నారు. ప్రభుత్వం కొనుగోలు చేసే ఎలక్ట్రానిక్ అప్లయన్సెస్ కి 5 స్టార్ రేటింగ్ ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. విద్యుత్ పరిరక్షణ, రెన్యూయెబుల్ ఎనర్జీ పెంచడానికి రెడ్కో చేపడుతున్న కార్యక్రమాలను అభినందించారు. జెన్ కో ట్రాన్స్ కో సీఎండి ప్రభాకర్ రావు మాట్లాడుతూ.. విద్యుత్ లేనిదే మానవ

మనుగడలేదు. అన్నింటికి విద్యుత్ అవసరమే. కానీ దానిని పొదుపుగా వాడాలి. రాష్ట్రం ఏర్పడిన నాటికంటే ఇప్పుడు విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం రెట్టింపు అయ్యిందన్నారు. ఱఅఱఅ సీఎండి రఘుమారెడ్డి మాట్లాడుతూ.. వాతావరణ మార్పులు తీవ్ర ప్రభావం చూపిస్తున్నాయన్నారు. శిలాజ ఇంధనాల వాడకం పెరిగి కాలుష్య స్థాయి పెరిగిపోతోందన్నారు. ఇంధన అనవసర వినియోగం తగ్గించాలని.. భవిష్యత్ తరాలకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెడ్కో ఎండీ జానయ్య,రెడ్కో ఉద్యోగులు, పలు సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వేములవాడలో మంత్రి కేటీఆర్ పర్యటన.. రూ. 72 కోట్ల పనులకు శంకుస్థాపన

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 20 (నేటినిజం ప్రతినిధి): రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ఇవాళ వేములవాడ నియోజకవర్గంలో పర్యటిస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్‌బాబుతో కలిసి మంత్రి కేటీఆర్ రూ. 72 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. రూ. 20 కోట్లతో చేపట్టనున్న పట్టణ రహదారులు, స్టేడియం, సినారె కళామందిరం పునర్నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. అలాగే రూ. 52 కోట్లతో రహదారుల పునరుద్ధరణ పనుల శిలాఫలాకాన్ని ఆవిష్కరించారు. ఆ తర్వాత రుద్రంగిలో 3.50 కోట్లతో నిర్మించిన కస్తూర్బా స్కూల్ భవనాన్ని ప్రారంభించారు.

ఈ కార్యక్రమాల్లో జిల్లా ప్రజా పరిషత్ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

డ్రగ్స్ పరీక్ష కోసం రక్తం ఇచ్చేందుకు సిద్ధం.. బండి సంజయ్‌కు కేటీఆర్ సవాల్

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 20 (నేటినిజం ప్రతినిధి): డ్రగ్స్ విమర్శలపై మంత్రి కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. డ్రగ్స్ పరీక్ష కోసం నా రక్తం ఇచ్చేందుకు సిద్ధం అని కేటీఆర్ బండి సంజయ్‌కు సవాల్ విసిరారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో డ్రగ్స్ విమర్శలపై ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు కేటీఆర్ ఈ విధంగా బదులిచ్చారు.

డ్రగ్స్ టెస్టుకు ఏదంటే అది ఇస్తా.. చెప్పు తీసుకొని కొడుతా.. పడుతాడా.. నేను చిత్తశుద్ధిగా బయటకు వస్తా.. కరీంనగర్ చౌరస్తాలో చెప్పుదెబ్బలు తింటాడా..? డ్రగ్స్ కాదు.. నా రక్తం, నా చర్మం తీసుకుపోతాడా..? ఏం తీసుకుపోతడో తీసుకపొమ్మను. నా వెంట్రుకలు కూడా ఇస్తా. నేను బయటకు చిత్తశుద్ధితో వచ్చిన తర్వాత కరీంనగర్ చౌరస్తాలో కమాన్ దగ్గర చెప్పు దెబ్బలు తింటడు.

నా చెప్పు దెబ్బలు కాదు.. ఆయన చెప్పుతోనే ఆయన కొట్టుకుంటాడా..? కరీంనగర్ కమాన్ వద్ద కొట్టుకోవాలి. దీనికి సిద్ధమైతే నేను ఇక్కడ్నే ఉంటాను. రమ్మను.

ఏ డాక్టర్ను తీసుకోస్తడో తీసుకురమ్మను. నా వెంట్రుకలు, నా రక్తం, నా గోర్లు, అవసరమైతే కిడ్నీ కూడా ఇస్తా. ఆయనకు ఏమైనా తెలివి ఉందా? ఇదేం రాజకీయం.. మనిషా పశువా.. కరీంనగర్‌కు ఏం చేసిండో చెప్పనికి చేత కాదు.. కానీ అరుపులు, పెడబొబ్బలు పెడుతుండు అని కేటీఆర్ ఘాటుగా బదులిచ్చారు.

క్రిస్మస్ విందు ఏర్పాట్లను పరిశీలించిన మంత్రులు

హైదరాబాద్, డిసెంబర్ 20: క్రిస్మస్ సందర్భంగా క్రైస్తవులకు ప్రభుత్వం బుధవారం విందు ఇవ్వనున్నది. ఈ మేరకు ఏర్పాట్లను మంత్రులు కొప్పుల ఈశ్వర్, తలసాని శ్రీనివాస్ యాదవ్, మహమూద్ అలీ, జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మితో పాటు నగర ఎమ్మెల్యేలు పరిశీలించారు. విందుకు సీఎం కేసీఆర్ హాజరవుతారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక సీఎం కేసీఆర్ నేతృత్వంలో క్రిస్మస్ వేడుకలు అధికారికంగా సీఎం కేసీఆర్ జరుపుతున్నారన్నారు. క్రైస్తవులతో కలిసి విందులో పాల్గొంటారని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ ఇచ్చే విందులో దాదాపు 12వేల మంది పాల్గొంటారని, ఈ మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చెప్పారు. విందును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. విందుకు హాజరయ్యే అతిథులంతా 5 గంటల వరకు చేరుకోవాలని కోరారు. ఈ సందర్భంగా పలువురికి అవార్డులు అందజేయనున్నట్లు వివరించారు.

ప్రతిష్టాత్మక రామానుజన్ పురస్కార విజేత డా: నీనా గుప్తా

(22 ఫిబ్రవరి 'జాతీయ గణితశాస్త్ర దినోత్సవం' సందర్భంగా)

డిగ్రీ వరకు చదివి, పెళ్లి చేసుకొని జీవితాన్ని సాధారణ గృహిణిగా గడపాలనుకున్న ఓ మధ్య తరగతి భారత మహిళ నీనా గుప్తాలోని గణితశాస్త్ర అపార జ్ఞానం తన కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో గణితంలో ఉన్నత చదువులు పూర్తి చేయడం, ఐయస్ఐలో డాక్టరేట్ అందుకోవడంతో పాటు అక్కడే ఆచార్యురాలిగా సేవలందిస్తూ ప్రపంచ ప్రఖ్యాత గణిత శాస్త్రవేత్తగా గుర్తింపు పొందడం నేటి భారతీయ యువతకు ప్రేరణాత్మకం. బీజగణిత జ్యామితి రంగంలో ప్రపంచ స్థాయి గుర్తింపు పొందిన 38-ఏండ్ల వయసుగల డా: నీనా గుప్తా తాజాగా ప్రతిష్మాత్మక 'డియస్టి-ఐసిటిపి-ఐయంయు రామానుజన్ ప్రైజ్-2021' పురస్కారానికి కూడా ఎంపిక కావడం భారతీయులకు గర్వకారణంగా నిలుస్తున్నది. 2005 నుంచి నేటి వరకు రామానుజన్ పురస్కారాన్ని అందుకున్న 4వ భారతీయ గణిత శాస్త్రవేత్తగా, 3వ భారత మహిళగా నీనా గుప్తా ప్రత్యేక గుర్తింపు పొందడం హర్షదాయకం. ఇండియన్ స్టాటిస్టికల్ ఇనిస్టిట్యూట్ (ఐయస్ఐ) కోల్‌కతాలో ఆచార్యురాలిగా విశేష సేవలు అందిస్తున్న డా: నీనా గుప్తా అతి చిన్న వయస్సు గల విజేతగా నిలిచింది. బీజగణిత జ్యామితి రంగంలో నీనా గుప్తా చేసిన పరిశోధనలలో భాగంగా అసాధారణ 'జరిస్కీ క్యాన్సిలేషన్ ప్రాబ్లమ్'కు సమాధానాన్ని సవివరంగా వివరించి ప్రపంచ గణిత శాస్త్రజ్ఞుల దృష్టిని ఆకర్షించి, వారి మన్ననలు పొందగలిగిన భారతీయ మహిళా గణిత శాస్త్రవేత్తగా పేరు తెచ్చుకుంది. ఇప్పటి వరకు డా: నీనా గుప్తాలతో కలిపి ముగ్గురు ఐయస్ఐ శాస్త్రవేత్తలకు రామానుజన్ పురస్కారం వరించడం విశేషంగా చెప్పవచ్చు.

నీనా గుప్తను వరించిన పురస్కారాలు:

కలకత్తాలో జన్మించిన నీనా గుప్తా ఖల్సా హైస్కూల్‌లో పాఠశాల విద్య, బెతూనే కళాశాలలో బియస్‌సి మ్యాథ్స్(2006), నేషనల్ స్టాటిస్టికల్ ఇనిస్టిట్యూట్‌లో ఏకైక మహిళగా యంయస్‌సి(2008), ఆచార్య ఏ కే దత్తా పర్యవేక్షణలో పిహెచ్‌డి (2011) పూర్తి చేశారు. డా: నీనా గుప్తా గణితశాస్త్ర కృషికి స్పందించిన ఇండియన్ నేషనల్ సైన్స్ అకాడమీ గణిత శాస్త్ర సమాజం 'యంగ్ సైంటిస్టు అవార్డు-2014' అందించింది. 2019లో శాంతి స్వరూప్ భట్నాగర్ పురస్కారం, టాటా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రిసెర్చ్ విజిటింగ్ ప్రొఫెసర్, సరస్వతీ కౌసిక్ పతకం-2013, అబ్దస్ సలామ్ రామానుజన్ బహుమతి-2021, శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ రీసెర్చ్ ఫెల్లోషిప్-2008, స్వర్ణ జయంతి ఫెల్లోషిప్ అవార్డు-2015, మద్రాస్ యూనివర్సిటీ రామానుజన్ ప్రైజ్-2014 లాంటి పలు జాతీయ, అంతర్జాతీయ స్థాయి పురస్కారాలతో పాటు గణితశాస్త్ర పరిశోధనా వ్యాసాలను మన డా నీనా గుప్తా రచించగలగడం విశేషం. బీజగణిత జ్యామితిలో ప్రపంచ గణిత శాస్త్రవేత్తలకు 1949 నుంచి గత 70-ఏళ్ళగా సవాళుగా నిలిచిన 'జరిస్కీ క్యాన్సిలేషన్ ప్రాబ్లమ్'ను సశాస్త్రీయంగా 2014లోనే పరిష్కరించిన మహా మేధావి మన నీనా గుప్తా అని ప్రకటించడం భారతీయులకే కాకుండా అంతర్జాతీయ గణిత శాస్త్ర సమాజానికి కూడా శ్రీనివాస రామానుజన్ అయ్యర్ వారసురాలిగా గర్వకారణంగా నిలిచింది.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

చిలుకా నగర్ లోని ప్రార్థన శక్తి చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

హైదరాబాద్, డిసెంబర్ 20 (ఎక్స్ ప్రెస్ న్యూస్); చిలకా నగర్ లోని ప్రార్థన శక్తి చర్చిలో క్రిస్మస్ వేడుక ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పాస్టర్ జి సుమిత్ర, పాస్టర్ జి జేమ్స్ స్టీవార్డ్ ముఖ్య వ్యాఖ్య సందేశాలు చేసారు. సమాజ రక్షకుడైన ఏసు నామాన్ని ప్రతి ఒక్క క్రైస్తవుడు స్మరించాలన్నారు. ఆయన నామ స్మరనతోనే మన పాపలు హరించి యావత్ కుటుంభం సుఖశాంతులతో వర్ధిల్లుతున్దన్నారు.ప్రతి ఏట దిసంబర్నెలలో జరిగే క్రిస్మస్ వేడుకలలో అందరు పాల్గొని దేవుని నామ స్మరణతో పునితులు కావాలన్నారు.ఈ కార్యక్రమంలోపి. టాటా,పి జితేందర్,బిసి ఐక్యవేదిక గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షురాలు వాణి రెడ్డి,పి రాజు డేవిడ్,పి రాహుల్ జాయ్,పి నికల్ జాయ్, తారా తదితరులు పాల్గొన్నారు.అనంతరం వాణి రెడ్డి తో పాటు పలువురిని శాలువాతో సత్కరించారు.

విద్యార్థులు క్రమశిక్షణతో చదివి లక్ష్యం దిశగా అడుగులు వేయాలి : ఎమ్మెల్యే రఘునందన్ రావు

మెదక్, డిసెంబర్ 16: (నేటినిజం ప్రతినిధి):పనులు పూర్తయిన నాలుగు సంవత్సరాలకు ఎట్టకేలకు దుబ్బాక ప్రభుత్వం ఉన్నత పాఠశాల ప్రారంభమైందని, సంవత్సరాల కల నెరవేరిన సందర్భంగా దుబ్బాక ఉన్నత పాఠశాల, కళాశాల విద్యార్థులకు దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం పాఠశాలను ఎమ్మెల్యే రఘునందన్ సందర్శించి, మార్నింగ్ ప్రేయర్ లో పాల్గొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి లక్ష్యం దిశగా అడుగులు వేయాలన్నారు. పాఠశాల విద్యార్థులతో కలిసి ముచ్చుటించి విద్యార్థులకు ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తన దృష్టికి వచ్చిన సమస్యలను వీలైనంత త్వరలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలపై పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఎంఈఓ ఎమ్మెల్యే రఘునందన్ రావుకి వినతిపత్రం అందజేశారు. పట్టణాల సిబ్బంది కోరిక మేరకు విద్యార్థుల ఎలక్ట్రానిక్ వాటర్ ఫిల్టర్ అందజేశారు. త్వరలో మళ్లీ వస్తానని పాఠశాలలో పిచ్చి మొక్కలు లేకుండా చూడాలని పాఠశాల సిబ్బందిని ఆదేశించారు. త్వరలో పాఠశాల ఆవరణలో శ్రమదానం నిర్వహిస్తామని తెలిపారు.

విశాఖ స్టీల్ ప్లాంటే కాదు.. ఈ మూడు విమానాశ్రయాలు ప్రైవేటీకరణ!...

న్యూ డిల్లీ డిసెంబర్ 20 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);ఇది నిజంగా షాకింగే. ఏపీలో విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ వ్యవహారం ఇప్పటికే పెద్ద ఎత్తున వివాదాస్పదమైంది. దీనిపై ప్రతిపక్షాలు కార్మిక సంఘాలు ఇతర ప్రజా సంఘాలు పోరాడుతున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. మరోవైపు జగన్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తోందని విమర్శలు ఉన్నాయి.ఇప్పుడు ఇక విమానాశ్రయాల వంతు వచ్చింది. ఆంధ్రప్రదేశ్లోని విజయవాడ తిరుపతి రాజమండ్రి విమానాశ్రయాలు ప్రైవేటీకరణ జాబితాలో ఉన్నాయి. ఈ విషయాన్ని స్వయంగా కేంద్ర ప్రభుత్వమే వెల్లడించడం గమనార్హం.నేషనల్ మానిటైజేషన్ పైప్లైన్ కింద కేంద్ర ప్రభుత్వం 2022?25 మధ్యకాలంలో దేశంలో 25 విమానాశ్రయాలను లీజుకు ఇవ్వాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. అందులో విజయవాడ తిరుపతి రాజమండ్రి విమానాశ్రయాలు ఉన్నాయి. విమానాశ్రయాల ప్రైవేటీకరణపై రాజ్యసభలో కేరళ సీపీఎం సభ్యుడు ఎలమారం కరీం అడిగిన ప్రశ్నకు కేంద్ర పౌరవిమానయాన శాఖ సహాయ మంత్రి వీకేసింగ్ ఈ మేరకు సమాధానం ఇచ్చారు. దీంతో ఆంధ్రప్రదేశ్ లో మూడు విమానాశ్రయాల ప్రైవేటీకరణ వ్యవహారం బయటపడింది. ఇప్పటివరకు దేశంలోని 8 విమానాశ్రయాలను పబ్లిక్ ? ప్రైవేటు పార్టనర్షిప్ (పీపీపీ) విధానంలో లీజుకు ఇచ్చారు.దీంతో ఇప్పుడీ ఈ వ్యవహారం మళ్లీ ఏపీలో అధికార ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధానికి దారితీసే అవకాశం ఉంది. ఇప్పటికే విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై భగ్గుమంటున్న ప్రతిపక్షాలు ఈ మూడు విమానాశ్రయాల ప్రైవేటీకరణపై విరుచుకుపడే అవకాశం ఉందని అంటున్నారు.మరోవైపు జగన్ ప్రభుత్వం పీపీపీ విధానంలో నిర్మిస్తున్న భోగాపురం గ్రీన్ఫీల్డ్ ఎయిర్పోర్టుకు 2203 ఎకరాలు కావాల్సి ఉండగా ఇప్పటివరకు 2160.47 ఎకరాలు సేకరించినట్లు కేంద్ర మంత్రి వీకే సింగ్ రాజ్యసభలో తెలిపారు. ఈ విమానాశ్రయ నిర్మాణానికి రూ.2500 కోట్లు అవుతుందని ప్రాథమికంగా అంచనా వేసినట్లు వెల్లడించారు.కన్సెషన్ అగ్రిమెంట్ ప్రకారం విమానాశ్రయం తొలి దశ పూర్తయితే ఏటా 60 లక్షల మంది ప్రయాణికుల అవసరాలను భోగాపురం విమానాశ్రయం తీర్చగలుగుతుందన్నారు. 2022 శీతాకాల షెడ్యూల్ ప్రకారం... ఆంధ్రప్రదేశ్లోని మూడు అంతర్జాతీయ విమానాశ్రయాల నుంచి 15 అంతర్జాతీయ విమానాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

కొత్త విమానాశ్రయాలు నిర్మించబడ్డాయి మరియు ఉన్నతీకరించబడ్డాయి

న్యూఢిల్లీ, డిసెంబర్ 20:దేశ వ్యాప్తంగా 21 గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాల ఏర్పాటుకు ప్రభుత్వం 'సూత్రప్రాయంగా ఆమోదం' తెలిపింది. ఇప్పటివరకు తొమ్మిది గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాలు ఇప్పటికే ప్రారంభించబడ్డాయి మరియు గోవాలోని మోపా వద్ద పదవ గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం 11.12.2022న ప్రారంభించబడింది. 2018 సంవత్సరం నుండి, ఏడు గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాలు పాక్యోంగ్ (సిక్కిం), కన్నూర్ (కేరళ), కలబురగి (కర్ణాటక), సింధుదుర్గ్ (మహారాష్ట్ర), ఖుషినగర్ (ఉత్తరప్రదేశ్), ఓర్వకల్ (ఆంధ్రప్రదేశ్) మరియు దోనీ పోలో (అరుణాచల్ ప్రదేశ్) గోవాలోని మోపాలో మనోహర్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌ను ప్రారంభించడంతో పాటు విమానాశ్రయాలు కూడా ప్రారంభించబడ్డాయి. విమానాశ్రయాల ఉన్నతీకరణ అనేది ఒక నిరంతర ప్రక్రియ. భూమి లభ్యత, వాణిజ్య సాధ్యత, సామాజిక-ఆర్థిక పరిగణనలు, ట్రాఫిక్ డిమాండ్ / అటువంటి విమానాశ్రయాల నుండి ఆపరేట్ చేయడానికి విమానయాన సంస్థలు ఇష్టపడటం మొదలైన వాటిపై ఆధారపడి ఎప్పటికప్పుడు ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా చే విమానాశ్రయాల ఉన్నతీకరణ చేయబడుతుంది. విమానాశ్రయాల నిర్మాణం మరియు ఉన్నతీకరణ కోసం, ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా 2017-18లో రూ 2504.38 కోట్లు, 2018-19లో రూ. 4297.44 కోట్లు, 2019-20లో రూ. 4713.49 కోట్లు, 2020-21లో రూ. 4350 కోట్లు మరియు 2021-22లో రూ. 3724.34 కోట్లు ఆస్తుల నిర్మాణానికి పెట్టుబడులు పెట్టింది. కోవిడ్‌కు ముందు కాలంలో, 2017-18తో పోలిస్తే 2018-19 సంవత్సరంలో దేశవ్యాప్తంగా ఉన్న విమానాశ్రయాలలో ప్రయాణీకుల సంఖ్య 11.6% పెరిగింది. మహమ్మారి కాలంలో ప్రయాణికుల రద్దీ తగ్గింది. అయితే, కోవిడ్ తర్వాత, 2021-22 సంవత్సరంలో 2020-21 సంవత్సరంతో పోలిస్తే 63.7% పెరిగింది. పౌర విమానయాన మంత్రిత్వ శాఖలోని సహాయ మంత్రి జనరల్ (డాక్టర్) వి.కె. సింగ్ (రిటైర్డ్) ఈరోజు రాజ్యసభలో ఒక ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానంలో ఈ సమాచారాన్ని అందించారు.

దేశంలో పౌర విమానయాన రంగం అభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న చర్యలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 20:దేశంలో ప్రాంతీయ స్థాయిలో విమాన సౌకర్యాలు అభివృద్ధి చేసి, సామాన్య ప్రజలకు విమాన ప్రయాణాన్ని అందుబాటులోకి తీసుకు రావడానికి పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ప్రాంతీయ ప్రాంతీయ కనెక్టివిటీ స్కీమ్ (ఖీఉూ) - ఉడాన్ (ఉడే దేశ్ కా ఆమ్ నాగ్రిక్) పథకాన్ని 21-10-2016 న ప్రారంభించింది. ప్రస్తుతం ఉన్న ఎయిర్‌స్ట్రిప్‌లు మరియు విమానాశ్రయాల పునరుద్ధరణ ద్వారా దేశంలోని సేవలందించబడని మరియు తక్కువ సేవలు పొందుతున్న విమానాశ్రయాలకు ఎక్కువ విమానాలు నడపడానికి ఉడాన్ పథకం ఉపయోగపడుతుంది. డిమాండ్-ఆధారిత పథకంగా . ఉడాన్ అమలు జరుగుతుంది. ఎయిర్‌లైన్ ఆపరేటర్లు నిర్దిష్ట మార్గంలో విమానాలు నడపడానికి గల సాధ్యాసాధ్యాలను అంచనా వేస్తారు. ఎప్పటికప్పుడు పథకంలో భాగంగా నిర్వహించే వేలంలో పాల్గొంటారు. విమానయాన సంస్థల ఎంపిక పారదర్శక బిడ్డింగ్ ప్రక్రియ ద్వారా జరుగుతుంది.

30.11.2022 నాటికి ఉడాన్ కింద నాలుగు రౌండ్ల వేలం పాటలు జరిగాయి. 453 మార్గాలు ప్రారంభమయ్యాయి, 2 వాటర్ ఏరోడ్రోమ్ ,9 హెలిపోర్ట్‌లతో సహా 70 విమానాశ్రయాలు పనిచేస్తున్నాయి. 2.15 లక్షలకు పైగా ఉడాన్ విమానాలు నడిచాయి మరియు 1.1 కోట్ల మంది ప్రయాణికులు ఉడాన్ ప్రయోజనాలను పొందారు. ఈ పథకం సరసమైన విమాన ఛార్జీలతో టైర్-2, టైర్-3 నగరాలకు విమాన సౌకర్యాన్ని అందించగలిగింది. ప్రజల ప్రయాణ విధానంలో మార్పు తెచ్చింది.

కొండ ప్రాంతాలు, ఈశాన్య రాష్ట్రాలు మరియు గిరిజన ప్రాంతాల నుండి పాడైపోయే ఆహార ఉత్పత్తులు రవాణా చేయడం కోసం కృషి ఉడాన్ 2.0 ప్రారంభమయ్యింది. కృషి ఉడాన్ పథకం కింద, ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ల్యాండింగ్ పార్కింగ్, టెర్మినల్ నావిగేషన్ ల్యాండింగ్ ఛార్జీలు (ఖఔఅ) మరియు రూట్ నావిగేషన్ ఫెసిలిటీ ఛార్జీలను (ఖీఔఈఅ) భారతీయ విమాన సంస్థలు మరియు ఖ2అ (ప్యాసింజర్-టు-కార్గో) విమానాలకు మినహాయింపు ఇస్తోంది. ఈశాన్య, కొండ మరియు గిరిజన ప్రాంతం మరియు ఇతర ప్రాంతాలు/ప్రాంతాల్లో ఉన్న 28 విమానాశ్రయాల్లో ఈ సౌకర్యం అందుతోంది. ప్రధానంగా 25 విమానాశ్రయాల్లో దీనిని అమలు చేయడం జరుగుతుంది. కృషి ఉడాన్ 2.0 పథకంపై సమీక్ష నిర్వహించిన మంత్రిత్వ శాఖ మరో 05 విమానాశ్రయాలు ఈ పథకం పరిధిలోకి తెచ్చింది. ప్రస్తుతం ఉడాన్ మొత్తం 58 విమానాశ్రయాల్లో అమలు జరుగుతోంది.

విమానాశ్రయాల సౌకర్యాల నవీకరణ/ఆధునీకరణ అనేది నిరంతర ప్రక్రియగా అమలు జరుగుతుంది. భూమి లభ్యత, వాణిజ్య , సామాజిక-ఆర్థిక అంశాలు, ట్రాఫిక్ డిమాండ్/అంగీకారం, విమానయాన సంస్థలు విమానాశ్రయాల నుంచి విమానాలు నడపడం ప్రాతిపదికగా ఎప్పటికప్పుడు ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ంంఎ) మరియు ఇతర విమానాశ్రయ అభివృద్ధి సంస్థలు కార్యక్రమాలు అమలు చేస్తాయి.వచ్చే ఐదేళ్లలో విమానాశ్రయ రంగంలో 98,000 కోట్ల రూపాయలను ఆధునీకరణ, విస్తరణ కార్యక్రమాలపై ఖర్చు చేయాలని ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా మరియు ఇతర విమానాశ్రయ అభివృద్ధి సంస్థలు నిర్ణయించాయి. ఇప్పటికే ఉన్న టెర్మినల్స్, కొత్త టెర్మినల్స్ మరియు రన్‌వేలను బలోపేతం చేయడం మరియు ఇతర కార్యకలాపాల విస్తరణ మరియు మార్పుల కోసం కార్యక్రమాలు అమలు జరుగుతాయి.

దేశంలో 21 గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకరించింది. దేశవ్యాప్తంగా గోవాలోని మోపా, నవీ ముంబై, మహారాష్ట్ర లోని షిర్డీ మరియు సింధుదుర్గ్, కర్ణాటకలోని కలబురగి, విజయపుర, హాసన్ మరియు శివమొగ్గ, మధ్యలోని దబ్రా (గ్వాలియర్) ఉత్తరప్రదేశ్‌లో ఖుషీనగర్ మరియు నోయిడా (జేవార్), గుజరాత్‌లోని ధోలేరా మరియు హిరాసర్, పుదుచ్చేరిలోని కారైకల్, ఆంధ్రప్రదేశ్‌లోని దగదర్తి, భోగాపురం మరియు ఒరవకల్ (కర్నూలు), పశ్చిమ బెంగాల్‌లోని దుర్గాపూర్, సిక్కింలోని పాక్యోంగ్, కేరళలోని కన్నూర్ మరియు దోనీ పోలో, అరుణాచల్ ప్రదేశ్‌లోని ఇటానగర్ వంటి 21 గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాల ఏర్పాటుకు భారత ప్రభుత్వం 'సూత్రప్రాయ' ఆమోదం తెలిపింది.2019 నుంచి 2022 వరకు 10 గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాలతో సహా 38 కొత్త విమానాశ్రయాలు ప్రారంభమయ్యాయి. ఖీఉూ రూట్‌లు ఉడాన్ పథకం క్రింద మొత్తం 351 సర్వీసులు అందుబాటులోకి వచ్చాయి. పౌర విమానయాన మంత్రిత్వ శాఖ డ్రోన్ రూల్స్ 2021 ని 25 ఆగస్టు 2021న ప్రకటించింది. డ్రోన్ రూల్స్, 2021 ప్రకారం, డ్రోన్ల నిర్వహణ కోసం పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఇంటరాక్టివ్ ఎయిర్‌స్పేస్ మ్యాప్‌ను ప్రచురించింది. మొత్తం గగనతలాన్ని ఎరుపు, పసుపు మరియు ఆకుపచ్చ జోన్‌లుగా విభజించింది. డ్రోన్‌ల కోసం ప్రొడక్షన్-లింక్డ్ ఇన్సెంటివ్ (ఖఐఎ) పథకం కూడా 30 సెప్టెంబర్ 2021న నోటిఫై చేయబడింది.అత్యవసర వైద్య సేవల (ఊఇఊ) కోసం హెలికాప్టర్ సేవలను అభివృద్ధి చేయడానికి, అవసరమైన ప్రజలకు వేగవంతమైన వైద్య సేవలను అందించడానికి, ప్రాజెక్ట్ సంజీవని అనే పథకాన్ని పర్వత రాష్ట్రమైన ఉత్తరాఖండ్‌లో పైలట్ ప్రాజెక్ట్‌ను చేపట్టాలని ప్రభుత్వం భావిస్తోంది.

పౌర విమానయాన మంత్రిత్వ శాఖ కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, ఆర్థిక మంత్రిత్వ శాఖ, ఆఉఅం మరియు పరిశ్రమల వాటాదారులతో సంప్రదింపులు జరిపి ఔూఖ కేటగిరీ కింద చిన్న విమానయాన సంస్థలు/హెలికాప్టర్ కార్యకలాపాలను ప్రోత్సహించడానికి పాక్షిక యాజమాన్యంపై మార్గదర్శకాలు రూపొందించే అవకాశాలను అంచనా వేసే ప్రక్రియలో ఉంది.ఏవియేషన్ టర్బైన్ ఇంధనంపై (యఈ) విలువ ఆధారిత పన్ను (ఎయి) కింది రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాలు 1-4% వరకు తగ్గించాయి.

(తి) అండమాన్ నికోబార్ దీవులు, (తితి) ఉత్తరాఖండ్, (తితితి) జమ్మూ కాశ్మీర్, (తిల) లడఖ్, (ల) హిమాచల్ ప్రదేశ్, (లతి) త్రిపుర, (లతితి) మధ్యప్రదేశ్, (లతితితి) హర్యానా, (తిలీ) ఉత్తర ప్రదేశ్, (లీ) దాద్రా నగర్ హవేలీ మరియు డామన్ డయ్యూ, (లీతి) అరుణాచల్ ప్రదేశ్, (లీతితి) మణిపూర్, (లీతితితి) జార్ఖండ్ మరియు (లీతిల) మిజోరం. గుజరాత్ మరియు కర్ణాటకలు తమ రాష్ట్రాల్లో యఈపై వ్యాట్‌ను వరుసగా 5% మరియు 18%కి తగ్గించాయి.పౌర విమానయాన శాఖ సహాయ మంత్రి జనరల్ (డాక్టర్) వీకే సింగ్ (రిటైర్డ్) ఈరోజు రాజ్యసభలో ఒక ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానంలో ఈ సమాచారం అందించారు.

ప్రభుత్వం ద్వారా లీజు పొంది నివసిస్తున్న స్థలంపై యాజమాన్యపు హక్కు-మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

హైదరాబాద్ డిసెంబర్ 20 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ప్రభుత్వం ద్వారా లీజు పొంది నివసిస్తున్న స్థలంపై తమకే యాజమాన్యపు హక్కు కల్పించాలన్న అనేకమంది పేద ప్రజల కల సాకారం కానున్నది. ఆ దిశగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఎంతో కృషి చేస్తున్నారు. అనేకమంది పేద ప్రజల ఎన్నో సంవత్సరాల కల నెరవేరబోతుందని పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమ ల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ వెల్లడించారు. సోమవారం మారేడ్ పల్లి లోని న్యూ క్లబ్ లో ఏర్పాటు చేసిన ప్రభుత్వ లీజు స్థలాల లబ్ధిదారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశం లో కలెక్టర్ అమయ్ కుమార్, అఐఎం అధికారి కిషన్ రావు, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్టేట్ ఆఫీసర్ ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ లీజు స్థలాల్లో అనేకమంది గత 70, 80 సంవత్సరాల నుండి ఇండ్లు నిర్మించుకొని జీవిస్తున్నారని తెలిపారు. తాము ఉంటున్న స్థలాలను తమకే కేటాయిస్తూ యాజమాన్యపు హక్కు కల్పించాలని అనేకసార్లు అనేక ప్రభుత్వాలను కోరారని చెప్పారు. ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పేద ప్రజలకు అండగా ఉంటామని ఆచరణలో చూపారని అన్నారు. సుమారు 2600 కుటుంబాలు ప్రభుత్వ స్థలాలలో నివసిస్తుండగా, వారిలో 700 మందికి ఊ 816 క్రింద రెగ్యులరైజ్ చేయడం జరిగిందని, వివిధ కారణాలతో మిగిలిన వారు దరఖాస్తు చేసుకోలేక పోయారని తెలిపారు. విషయాన్ని క్యాబినెట్ సమావేశంలో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లగా, దరఖాస్తు చేసుకొనేందుకు మరోసారి అవకాశం కల్పించేలా చూడాలని చీఫ్ సెక్రెటరీని ఆదేశించారని చెప్పారు. చీఫ్ సెక్రెటరీ ఆదేశాలతో ఈ రోజు అధికారులు ఇక్కడ ఏర్పాటు చేసిన సమావేశానికి వచ్చారని వివరించారు. త్వరలోనే మీ కల నెరవేరబోతుందని, మీకు ఇది తెలంగాణ ప్రభుత్వం అందించే నూతన సంవత్సర కానుకగా మంత్రి శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు.

చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు కై రిలే నిరాహార దీక్ష

విజయవాడ డిసెంబర్ 20 (ఎక్స్ ప్రెస్ న్యూస్);జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ కన్వీనర్ బోను దుర్గా నరేష్ యాదవ్ ఆధ్వర్యంలో చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు కొరకు పోరాటం చేస్తున్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య మద్దతుగా విజయవాడ అలంకార్ ధర్నా చౌక్ లో ఒకరోజు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా బీసీ ఫైర్ బ్రాండ్ లీడర్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి కర్రి వేణుమాధవ్ మాట్లాడుతూ చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు పెట్టల్సిందే నని డిమాండ్ చేసారు.అలాగే జనాబా గణనలో బిసి గణన చేపట్టాలని, పార్లమెంట్ లో బిసి బిల్లు పెట్టాలని డిమాండ్ చేసారు.

దర్శి ఎమ్మెల్యే కుమారుడి వివాహ రిసెప్షన్ కు హాజరైన సీఎం జగన్

అమరావతి డిసెంబర్ 20: దర్శి ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ కుమారుడి వివాహ రిసెప్షన్‌కు ఏపీ సీఎం వైఎస్ జగన్ హాజరయ్యారు. ప్రకాశం జిల్లా పర్యటనకు విచ్చేసిన ఆయన వివాహ రిసెప్షన్ వేడుకలో పాల్గొని నూతన వధూవరులు రోహిత, రాజీవ్ లకు శుభాకాంక్షలు తెలిపి వారిని ఆశీర్వదించారు. ఈ వివాహ రిసెప్షన్ కు మంత్రి ఆదిమూలపు సురేశ్, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి కూడా హాజరయ్యారు.

ఏటీఎల్ మారథాన్ 2022-23: అటల్ ఇన్నోవేషన్ మిషన్‌కు దరఖాస్తుల ఆహ్వానం

న్యూఢిల్లీ, డిసెంబర్ 20:అటల్ ఇన్నోవేషన్ మిషన్ (ఏఐఎం) నీతి ఆయోగ్‌లు ఈరోజు ఏఐఎం యొక్క అటల్ టింకరింగ్ ల్యాబ్స్ ప్రోగ్రామ్ కింద ఫ్లాగ్‌షిప్ ఇన్నోవేషన్ ఛాలెంజ్ అయిన 'ఏటీఎల్ మారథాన్ 2022-23' కోసం దరఖాస్తుల ప్రక్రియను ప్రారంభించాయి.

ఏటీఎల్ మారథాన్ అనేది భారతదేశ వ్యాప్తంగా యువ ఆవిష్కర్తలకు అవకాశం అందిస్తుంది. తద్వారా వారు జాతీయ స్థాయి ఆవిష్కరణలతో పాటు సమాజంలోని సమస్యలకు వినూత్న పరిష్కారాలను వర్కింగ్ ప్రోటోటైప్‌లు లేదా కనీస ఆచరణీయ ఉత్పత్తి (ఎంవిపీ) రూపంలో అభివృద్ధి చేయవచ్చు.

మారథాన్ యొక్క గత ఎడిషన్ 7000పైగా ఆవిష్కరణలను చూసింది. వాటిలో టాప్ 350 భారతదేశంలోని ప్రముఖ కంపెనీలతో ఇంటర్న్‌షిప్ అవకాశాలు, ఏఐఎం,నీతిఆ ఆయోగ్ నుండి బహుమతులు మరియు సర్టిఫికేట్‌లను పొందాయి. ఈ సంవత్సరం ఏటీఎల్ మారథాన్ మరింత పెద్దదిగా మరియు గొప్పగా ఉండబోతోంది.

ఏటీఎల్ మారథాన్ ఈ ఎడిషన్ యొక్క థీమ్ "ఇండియాస్ జీ20 ప్రెసిడెన్సీ". భారతదేశం ఈ సంవత్సరం జీ20 అధ్యక్ష బాధ్యతలు స్వీకరించినందున ఏఐఎం దృష్టి సారించే సంబంధిత రంగాలలో అంతర్జాతీయంగా సంబంధిత సమస్యలపై సిఫార్సులను ప్రేరేపించే జీ20 వర్కింగ్ గ్రూప్ ఆధారంగా సమస్య ప్రకటనలను రూపొందించింది.

వివిధ రంగాలలోని ప్రపంచ సమస్యలను పరిష్కరించడం ద్వారా మెరుగైన భారతదేశం కోసం మాత్రమే కాకుండా ప్రపంచానికి ఆవిష్కరణలు చేయడానికి విద్యార్థులకు భారీ అవకాశాన్ని సృష్టించడం దీని ఆలోచన. ఇది భారతదేశానికి ప్రత్యేక స్థానిక మరియు ప్రపంచ సమస్యలను పరిష్కరించడానికి విద్యార్థులకు ఒక ప్రత్యేక అవకాశం.

ఈ సంవత్సరం విద్యార్థులు పేర్కొన్న థీమ్‌లు కాకుండా ప్రాంతాలలో ప్రాజెక్ట్‌లను సమర్పించే అవకాశం ఉంది. విద్యార్థులు ఇచ్చిన సమస్య ప్రకటనలకు భిన్నంగా స్థానిక కమ్యూనిటీ సమస్యలను పరిష్కరించగలరు.

వైసీపీ గూండాల అరాచకాలుకు అడ్డుకట్ట వేయండి..

తిరుపతి, డిసెంబర్ 20:మాచర్ల నియోజకవర్గంలో టీడీపీ నాయకులు పై వైసీపీ గూండాలు పోలీసుల సహకారంతో దాడులు చేయడానికి ఖండిస్తూ జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డికి మంగళవారం వినతి పత్రాన్ని టీడీపీ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా తిరుపతి పార్లమెంటు టీడీపీ అధ్యక్షులు గొల్ల నరసింహ యాదవ్ మాట్లాడుతూ.. ఈ ఘటన పోలీసులు ఘోర వైఫల్యం అయిందన్నారు. వైసీపీ గుండాలు గుంపును నియంత్రించడానికి బదులుగా పోలీసులు టీడీపీ నాయకులని అదుపులోకి తీసుకొని మాచర్ల పట్టణం నుండి బలవంతంగా బయటికి పంపడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అలాగే వైసీపీ నాయకులను అదుపు చేయకపోగా పోలీసులు వారికి ఎందుకు వత్తాసు పలుకుతున్నారు . అంతు పట్టడం లేదన్నారు. టీడీపీ నాయకులు కార్యకర్తలు పై జరిగిన దాడి ప్రజాస్వామ్య వ్యవస్థ పై జరిగిన దాడిగా పరిగణించాల్సి ఉందన్నారు. పోలీసులు పక్షపాత ర వ్యవహరించినప్పుడే ప్రాథమిక హక్కులు. ప్రజాస్వామ్య పరిరక్షణ సాధ్యమవుతుందన్నారు. రాష్ట్రంలో పోలీసులు నిష్పక్షపాతంగా విధులు నిర్వహించి ఆసంగీకశక్తులపై ఆర్టికట్టుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం నియోజకవర్గ ఇన్ చార్జి సుగుణమ్మ మాట్లాడుతూ? నియోజకవర్గ ఇన్ చార్జి బ్రహ్మానంద రెడ్డి పై తప్పుడు కేసు పెట్టడానికి పోలీసులు ముందస్తు ప్రణాళికతో డిసెంబర్ 16వ తేదీన గ్రామంలో తనిఖీలు చేపడం జరిగిందని వివరించారు.నిప్పు పెట్టడంతో పాటు టీడీపీ నేతల ఇళ్లపై దాడి చేసి అడ్వాన్సులు సృష్టించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. టీడీపీ నేత యర్రం పోలిరెడ్డి ఇంటిపై దాడి చేసి నిప్పంటించడం చాలా బాధాకరమన్నారు 15 సవరాలు బంగారు, లక్షల రూపాయల నగదు లూటీ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ, నగర అధ్యక్షులు చినబాబు, కార్యదర్శి మహేష్ యాదవ్, రాష్ట్ర కార్యదర్శులు సూర సుధాకర్ రెడ్డి, బుల్లెట్ రమణ, విజయ్ కుమార్, తెలుగుదేశం నాయకులు మునిశేఖర్ రాయల్ పాల్గొన్నారు.

పాటియాలా, లూధియానా, అమృత్ సర్ లో ఖేలో ఇండియా మహిళల ట్రాక్ సైక్లింగ్

న్యూఢిల్లీ, డిసెంబర్ 20:నాలుగు జోన్స్ లోనూ జరిగే ఈ టోర్నమెంట్ కు యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వశాఖలోని క్రీడా విభాగం రూ. 1.15 కోట్లు మంజూరు చేసింది.

మొదటిసారిగా ఖేలో ఇండియా మహిళల టోర్నమెంట్ లో ట్రాక్ సైక్లింగ్ కూడా జోడించారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా వారి ఎన్ ఎస్ ఎన్ ఐ ఎస్ మొదటి దశ నార్త్ జోన్ అమృత్ సర్ కు ఆతిథ్యమిస్తుంది. ఈ పోటీ డిసెంబర్ 20, 21 తేదీలలో ఎన్ ఎస్ ఎన్ ఐ ఎస్ ఆవరణలో జరుగుతుంది. ఆ తరువాత నార్త్ జోన్ పోటీలు లూధియానాలోని పంజాబ్ వ్యవసాయ విశ్వవిద్యాలయానికి, అమృత్ సర్ లోని గురునానక్ దేవ్ విశ్వవిద్యాలయానికి వెళతాయి. అక్కడ డిసెంబర్ 23-24 తేదేలలో, డిసెంబర్ 28-29 తేదీలలో జరుగుతాయి. సౌత్ జోన్ మొదటి దశ కూడా తిరువనంతపురం లోని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆవరణలో డిసెంబర్ 26,27 తేదీలలో జరుగుతాయి. కేంద్ర క్రీడా మంత్రిత్వశాఖ సహకారంతో భారత సైక్లింగ్ సమాఖ్య ఈ టోర్నమెంట్ నిర్వహిస్తోంది. వివిధ విభాలలో పోటీలు జరుగుతాయి.ఖేలో ఇండియా మహిళా క్రీడల విభాగంలో ఈ ఏడాది జరిగే రోడ్ సైక్లింగ్ ఈవెంట్ లో డిసెంబర్ 24-25 తేదీల్లో బికనేర్ లో, తిరువనంతపురంలో డిసెంబర్ 29-30 తేదీల్లో జరిగే రోడ్ ఈవెంట్ ఉంటాయి.

దేశ కొత్త వృద్ధి చోదక శక్తిగా ఈశాన్య భారతం భారత దేశాన్ని ముందుకు తీసుకు వెళ్లేందుకు ఈశాన్య భారతం సిద్ధం

న్యూఢిల్లీ, డిసెంబర్ 20:కేంద్ర నౌకాశ్రయాలు, షిప్పింగ్ డ జలమార్గాలు, ఆయుష్ శాఖల మంత్రి శ్రీ సర్బానంద సోనోవాల్ ఈశాన్య ప్రాంత వృద్ధికి ఈశాన్య భారత మండలి (ఎన్ఈసీ) ఉత్ప్రేరకమని అన్నారు. ప్రధాన మంత్రి దార్శనికతతో కూడిన నాయకత్వంలో ఈశాన్య ప్రాంతం భారత దేశం దేశపు కొత్త వృద్ధి చోదక శక్తులు నిలుస్తున్నాయని అన్నారు. భారతావని తదుపరి ముందుకు ప్రయాణాన్ని నడపడానికి సిద్ధమై ఉన్నామని ఆయన అన్నారు. షిల్లాంగ్‌లో జరిగిన ఎన్ఈపీ స్వర్ణోత్సవ వేడుకలకు హాజరైన అనంతరం శ్రీ సోనోవాల్ తన అభిప్రాయాలను మీడియాతో పంచుకుంటూ.. "షిల్లాంగ్‌లోని ఈశాన్య మండలి (ఎన్ఈసీ) స్వర్ణోత్సవ వేడుకల సందర్భంగా ఈ రోజు గౌరవనీయులైన భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ రూ.2450 కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. ఈ శంఖుస్థాపనలు దేశ సమగ్రాభివృద్ధికి ఉద్దేశించిన 'సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్, సబ్‌కా ప్రయాస్' అనే మోడి విజన్‌కు నిజమైన ప్రతిబింబాలని అన్నారు. ప్రధాన మంత్రి మోడీ డైనమిక్ నాయకత్వంలో, ఈశాన్య ప్రాంతం యొక్క ఈ అద్భుతమైన ప్రయాణంలో భాగస్వాములు కావడానికి శాశ్వత శాంతి మరియు సమాజాలకు గౌరవంతో ఈశాన్య ప్రాంతం యొక్క వృద్ధి మరియు అభివృద్ధికి మార్గం నిర్దేశించబడింది. ఈరోజు ప్రధాని మోదీ ప్రారంభించిన ఈ ప్రాజెక్టులు మేఘాలయ మాత్రమే కాకుండా మొత్తం ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధిని వేగవంతం చేస్తాయి. ఈశాన్య ప్రాంతాలను అష్టలక్ష్మిగా గుర్తించి, ఈ ప్రాంతంలో కొత్త అభివృద్ధి యుగానికి నాంది పలికినందుకు గౌరవనీయులైన ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీకి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. " అని అన్నారు.

మసి కర్బనం

న్యూఢిల్లీ, డిసెంబర్ 20:హిమాలయ హిమానీనదాల అధ్యయనం అనేది భారతదేశంలో మరియు ప్రపంచవ్యాప్తంగా ఉన్న శాస్త్రవేత్తల పరిశోధనలు, డేటా సేకరణ మరియు వివిధ పరిశోధన అధ్యయనాల విశ్లేషణల ద్వారా అధ్యయనం చేయబడుతున్న సంక్లిష్టమైన మరియు అభివృద్ధి చెందుతున్న విషయం. హిమానీనదాలు మరియు వాటి లక్షణాలు హిమాలయాలలోని వివిధ ఉప ప్రాంతాలలో నిర్దిష్ట ప్రదేశాలలో సంక్లిష్టమైన మార్పులను ప్రదర్శిస్తాయి. హిమాలయాల్లో స్థిరమైన, తిరోగమనం లేదా పురోగమిస్తున్న హిమానీనదాలు ఉన్నాయి, తద్వారా హిమానీనదాలు పరిణామ గతిశీలత యొక్క సంక్లిష్ట భౌగోళిక మరియు చక్రీయ స్వభావాన్ని నొక్కి చెబుతుంది. ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో) ఇస్రో జియోస్పియర్ బయోస్పియర్ ప్రోగ్రామ్ (భూగోళంపై ఉన్న భూతలము జీవావరణం అధ్యయనం) కింద ఏరోసోల్ అబ్జర్వేటరీల నెట్‌వర్క్ (వాయువులో ఉండే ద్రవ లేదా ఘన కణాలును అధ్యయనం చేసే పరిశోధనా కేంద్రాలు నెట్వర్క్) ను నిర్వహిస్తోంది. ఈ నెట్‌వర్క్ నుండి కొలవబడే పారామితులలో ఒకటి మసి కర్బనం ద్రవ్యరాశి ఏకాగ్రత. ఏరోసోల్ అబ్జర్వేటరీల యొక్క పైన పేర్కొన్న ప్రాంతీయ నెట్‌వర్క్ నుండి భారతీయ ప్రాంతంపై మసి కర్బనం (బ్లాక్ కార్బన్) యొక్క దీర్ఘకాలిక సూచికలు గత దశాబ్దంలో తగ్గుతున్న ధోరణిని (0.24 'ణ ఎ-3ఎవజీతీ-1) స్పష్టంగా చూపుతున్నాయి.

5000 కంప్రెస్డ్ బయో-గ్యాస్ ఉత్పత్తి ప్లాంట్‌లను ఏర్పాటు చేయడానికి మరియు సీ బీ జీ ని ఉపయోగించడానికి మార్కెట్‌లో అందుబాటులో ఉంచడానికి "సస్టైనబుల్ ఆల్టర్నేటివ్ టువర్డ్స్ అఫర్డబుల్ ట్రాన్స్‌పోర్టేషన్ అనే కొత్త చొరవ ప్రారంభించబడింది.

'పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్ మరియు ఢిల్లీలోని ఎన్ సీ టీ రాష్ట్రాల్లో పంట అవశేషాల నిర్వహణ కోసం వ్యవసాయ యాంత్రీకరణను ప్రోత్సహించడం'పై సెంట్రల్ సెక్టార్ స్కీమ్ కింద, వ్యవసాయ యంత్రాలు మరియు ఇ పంట అవశేషాల నిర్వహణ కోసం పరికరాలు 50% తో ప్రోత్సహించబడ్డాయి. రైతులకు సబ్సిడీ మరియు కస్టమ్ హైరింగ్ కేంద్రాల ఏర్పాటుకు 80% సబ్సిడీ.

2025 - 26 నాటికి వాయు కాలుష్యము లో ధూళి (పర్టిక్యులేట్ మ్యాటర్) సాంద్రతలలో 40% తగ్గింపును సాధించాలనే లక్ష్యాలతో దేశవ్యాప్తంగా వాయు కాలుష్య సమస్యను సమగ్ర పద్ధతిలో పరిష్కరించడానికి కేంద్ర ప్రభుత్వం నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్‌ను దీర్ఘకాలిక, కాలపరిమితి, జాతీయ స్థాయి వ్యూహంగా అమలు చేస్తోంది.

సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ (అఖఱః) 131 నగరాలను జాతీయ పరిసర వాయు నాణ్యత ప్రమాణాలను మించిన పరిసర గాలి నాణ్యత స్థాయిల ఆధారంగా మరియు మిలియన్లకు పైగా జనాభా ఉన్న నగరాలను గుర్తించింది. ఈ నగరాల్లో అమలు చేయడానికి నగర నిర్దిష్ట క్లీన్ ఎయిర్ యాక్షన్ ప్లాన్‌లు నగర ప్రణాళికలు సిద్ధం చేయబడ్డాయి మరియు రూపొందించబడ్డాయి. ఈ ప్రణాళికలు నగర నిర్దిష్ట వాయు కాలుష్య కారకాలను (నేల ఉ రోడ్డు దుమ్ము, వాహనాలు, గృహ ఇంధనం, మునిసిపల్ ఘన వ్యర్థాలను కాల్చడం, నిర్మాణ సామగ్రి మరియు పరిశ్రమలు మొదలైనవి) నియంత్రించడానికి సమయ పరిమిత లక్ష్యాలను నిర్వచించాయి. ఫూస్టర్ అడాప్షన్ అండ్ మ్యాన్యుఫ్యాక్చరింగ్ ఆఫ్ ఎలక్ట్రిక్ వెహికల్స్ (ఈంఓఇ) ఫేజ్-2 పథకం రూపొందించబడింది. కాలుష్యాన్ని తగ్గించడానికి ఇటుక బట్టీలను జిగ్-జాగ్ టెక్నాలజీకి మార్చడం. పారిశ్రామిక యూనిట్లు పైప్డ్ సహజ వాయువుకు మారుతు న్నాయి. పర్యావరణం, అటవీ ఉ వాతావరణ మార్పుల శాఖ సహాయ మంత్రి శ్రీ అశ్విని కుమార్ చౌబే ఈరోజు లోక్‌సభలో లిఖితపూర్వక సమాధానంలో ఈ సమాచారాన్ని అందించారు.

నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్ ఇన్ మెడికల్ సైన్సెస్ (ఔఇఓ) నిర్వహించిన సైకిల్ ర్యాలీలో పాల్గొన్న కేంద్ర ఆరోగ్య మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ

న్యూఢిల్లీ, డిసెంబర్ 20:నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్ ఇన్ మెడికల్ సైన్సెస్ (ఔఇఓ) ఈ రోజు ఢిల్లీలో నిర్వహించిన సైకిల్లో ర్యాలీలో కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ పాల్గొన్నారు. "ధరిత్రిని రక్షించండి జీవితాలను రక్షించండి " నినాదంతో సైకిల్ ర్యాలీ జరిగింది. నిర్మాణ్ భవన్ నుంచి ప్రారంభమైన ర్యాలీ కర్తవ్య మార్గం మీదుగా సాగింది. అనేక మంది ఔత్సాహికులు ఉదయం నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. శారీరక వ్యాయామం చేయడం ఆరోగ్యం రక్షించుకొనే విధంగా ప్రజలను ప్రోత్సహించాలన్న లక్ష్యంతో ర్యాలీని నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్ ఇన్ మెడికల్ సైన్సెస్ నిర్వహించింది.

''గ్రీన్ ఎంపీ''గా గుర్తింపు పొందిన డాక్టర్ మాండవీయ సైకిల్ తొక్కడానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. సైకిల్ తొక్కి ఆరోగ్యం, శరీర దారుఢ్యం రక్షించుకోవాలని డాక్టర్ మాండవీయ పిలుపు ఇచ్చారు. శీతాకాల చలిని లెక్క చేయకుండా ర్యాలీ లో పాల్గొన్న వారిని మంత్రి అభినందించారు. " సైకిల్ వల్ల వాతావరణం కలుషితం కాదు. కాలుష్యం లేని వాహనం కాబట్టి పర్యావరణ సమస్యలను పరిష్కరించడానికి చక్రం గణనీయంగా సహాయపడుతుంది. అనేక అభివృద్ధి చెందిన దేశాలు పెద్ద ఎత్తున సైకిల్‌లను ఉపయోగిస్తున్నాయి. భారతదేశంలో సైకిల్ ని పేదవాడి వాహనంగా పిలుస్తారు, దీనిని ధనవంతుల వాహనంగా మార్చడం మా లక్ష్యం. ఇది "ఫ్యాషన్" నుండి "అభిరుచి"గా మార్చాల్సిన అవసరం ఉంది. గ్రీన్ ఎర్త్ మరియు హెల్త్ ఎర్త్ కోసం సైకిల్ తొక్కడం మన జీవితంలో భాగం చేద్దాం'' అని డాక్టర్ మాండవీయ అన్నారు.

ఆరోగ్య పరిరక్షణకు శారీరక వ్యాయామం తప్పనిసరి అని స్పష్టం చేసిన డాక్టర్ మాండవీయ సైకిల్ తొక్కడం కూడా ఒక శారీరక వ్యాయామం అని అన్నారు. "శారీరక మరియు మానసిక ప్రయోజనాల కోసం మన జీవితంలో వ్యాయామాన్ని అలవర్చుకోవాలి. శారీరక కార్యకలాపాలు అనేక అంటువ్యాధులు, జీవనశైలి వల్ల సంక్రమించే వ్యాధులను దూరంగా ఉంచుతాయి.ఆరోగ్య, పర్యావరణ పరిరక్షణ కోసం ''గో-గ్రీన్'' కార్యక్రమాన్ని అమలు చేస్తున్న నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్ ఇన్ మెడికల్ సైన్సెస్ ని డాక్టర్ మాండవీయ అభినందించారు.

సైకిల్ ర్యాలీ లో డాక్టర్ మాండవీయ తో పాటు నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్ ఇన్ మెడికల్ సైన్సెస్ అధ్యక్షుడు డాక్టర్ అభిజాత్ షేత్, పాలక మండలి సభ్యులు, సిబ్బంది, అధ్యాపకులు పాల్గొన్నారు.

నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్ ఇన్ మెడికల్ సైన్సెస్ నిర్వహించిన సైకిల్ ర్యాలీ

న్యూఢిల్లీ, డిసెంబర్ 20:నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్ ఇన్ మెడికల్ సైన్సెస్ (ఔఇఓ) ఈ రోజు ఢిల్లీలో నిర్వహించిన సైకిల్లో ర్యాలీలో కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ పాల్గొన్నారు.

"ధరిత్రిని రక్షించండి జీవితాలను రక్షించండి " నినాదంతో సైకిల్ ర్యాలీ జరిగింది. నిర్మాణ్ భవన్ నుంచి ప్రారంభమైన ర్యాలీ కర్తవ్య మార్గం మీదుగా సాగింది. అనేక మంది ఔత్సాహికులు ఉదయం నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు.

శారీరక వ్యాయామం చేయడం ఆరోగ్యం రక్షించుకొనే విధంగా ప్రజలను ప్రోత్సహించాలన్న లక్ష్యంతో ర్యాలీని నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్ ఇన్ మెడికల్ సైన్సెస్ నిర్వహించింది.

"గ్రీన్ ఎంపీ"గా గుర్తింపు పొందిన డాక్టర్ మాండవీయ సైకిల్ తొక్కడానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. సైకిల్ తొక్కి ఆరోగ్యం, శరీర దారుఢ్యం రక్షించుకోవాలని డాక్టర్ మాండవీయ పిలుపు ఇచ్చారు. శీతాకాల చలిని లెక్క చేయకుండా ర్యాలీ లో పాల్గొన్న వారిని మంత్రి అభినందించారు. " సైకిల్ వల్ల వాతావరణం కలుషితం కాదు.

కాలుష్యం లేని వాహనం కాబట్టి పర్యావరణ సమస్యలను పరిష్కరించడానికి చక్రం గణనీయంగా సహాయపడుతుంది. అనేక అభివృద్ధి చెందిన దేశాలు పెద్ద ఎత్తున సైకిల్‌లను ఉపయోగిస్తున్నాయి. భారతదేశంలో సైకిల్ ని పేదవాడి వాహనంగా పిలుస్తారు, దీనిని ధనవంతుల వాహనంగా మార్చడం మా లక్ష్యం.

ఇది "ఫ్యాషన్" నుండి "అభిరుచి"గా మార్చాల్సిన అవసరం ఉంది. గ్రీన్ ఎర్త్ మరియు హెల్త్ ఎర్త్ కోసం సైకిల్ తొక్కడం మన జీవితంలో భాగం చేద్దాం" అని డాక్టర్ మాండవీయ అన్నారు.

ఆరోగ్య పరిరక్షణకు శారీరక వ్యాయామం తప్పనిసరి అని స్పష్టం చేసిన డాక్టర్ మాండవీయ సైకిల్ తొక్కడం కూడా ఒక శారీరక వ్యాయామం అని అన్నారు. "శారీరక మరియు మానసిక ప్రయోజనాల కోసం మన జీవితంలో వ్యాయామాన్ని అలవర్చుకోవాలి.

శారీరక కార్యకలాపాలు అనేక అంటువ్యాధులు, జీవనశైలి వల్ల సంక్రమించే వ్యాధులను దూరంగా ఉంచుతాయి.ఆరోగ్య, పర్యావరణ పరిరక్షణ కోసం "గో-గ్రీన్" కార్యక్రమాన్ని అమలు చేస్తున్న నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్ ఇన్ మెడికల్ సైన్సెస్ ని డాక్టర్ మాండవీయ అభినందించారు.

సైకిల్ ర్యాలీ లో డాక్టర్ మాండవీయ తో పాటు నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్ ఇన్ మెడికల్ సైన్సెస్ అధ్యక్షుడు డాక్టర్ అభిజాత్ షేత్, పాలక మండలి సభ్యులు, సిబ్బంది, అధ్యాపకులు పాల్గొన్నారు.

గ్రామీణాభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత : మంత్రి సత్యవతి రాథోడ్

వరంగల్, డిసెంబర్ 20: రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందని రాష్ట్ర మహిళ,శిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. జిల్లాలోని గీసుగొండ మండలం కొనాయిమాకుల గ్రామంలో రూ.87.45 లక్షల వ్యయంతో బాలసదనం భవన నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. జిల్లా గ్రామీణాభివృద్ధి, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆధునిక వ్యవసాయ పనిముట్ల అద్దె కేంద్రం, రూ.7.71 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు ఆమె లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశానికి పట్టుగొమ్మలైన గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో పల్లెల్లో మౌలిక వసతులు పెరిగాయని అన్నారు. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలతో పల్లెలు కళకళలాడుతున్నాయని అన్నారు. గ్రామీణ రోడ్లను పెద్ద ఎత్తున నిర్మిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి, జిల్లా కలెక్టర్ బీ.గోపి, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, బీఆర్.ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

ఏసు క్రీస్తు బోధనలు అనుసరణీయం : ఎమ్మెల్యే జీఎంఆర్

మెదక్, డిసెంబర్ 20: నేటినిజం ప్రతినిధి): కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పని చేస్తున్నారని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు మండలం ఇంద్రేశం గ్రామ పంచాయతీ పరిధిలోని పిఎన్ ఆర్ కాలనీ, పటాన్ చెరు డివిజన్ పరిధిలోని కృషి డిఫెన్స్ కాలనీలో ఏర్పాటు చేసిన ప్రీ క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏసు క్రీస్తు బోధనలు అనుసరణీయమని అన్నారు. ప్రతి ఒక్కరూ పరమత సహనం పాటించాలని అన్నారు. ఈనెల 22వ తేదీన పటాన్ చెరు పట్టణంలోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో సెమి క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తున్నామని, ప్రతి ఒక్కరూ హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, ఇంద్రేశం గ్రామ సర్పంచ్ నర్సింలు, స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, కాలనీల సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

2014 నుంచి ఈశాన్య భారతంలో శాంతియుగం; పౌరుల మరణాల్లో 80% తగ్గుదల, 6000 మిలిటెంట్ల లొంగుబాటు: శ్రీ ఠాకూర్

న్యూఢిల్లీ, డిసెంబర్ 20:తీవ్రవాదాన్ని ఎంత మాత్రమూ సహించే ప్రసక్తే లేదన్న భారతదేశం ఆ విధానం మీద దృష్టి సారించిందని కేంద్ర మంత్రి శ్రీ అనురాగ్ ఠాకూర్ స్పష్టం చేశారు. ఈ రోజు ఆయన నివాసంలో జరిగిన మీడియా సమావేశంలో సుదీర్ఘమైన ప్రకటన విడుదల చేశారు. చట్టపరంగా యూఏపీఏ ను బలోపేతం చేయటం మీద ఒకవైపు ప్రభుత్వం పనిచేస్తోందని, మరోవైపు అమలు పరంగా జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ ఐ ఎ) సమర్థంగా పనిచేయటానికి సవరణ చట్టం చేసామాని చెప్పారు. ఈ చర్యలన్నీ కలసికట్టుగా తీవ్రవాద పర్యావరణాన్ని బలహీనపరుస్తాయని ధీమా వ్యక్తం చేశారు.

తీవ్రవాదాన్ని అంతమొందించాల్సిన అవసరాన్ని అంతర్జాతీయ వేదికల మీద భారతదేశం బలంగా చెప్పిందని మంత్రి గుర్తు చేశారు. తీవ్రవాదం మీద పోరుకు ప్రపంచ దేశాలన్నీ ఏకం కావాల్సిన అవసరాన్ని ప్రధాని నరేంద్ర మోదీ నొక్కి చెబుతూ వస్తున్నారన్నారు. ఢిల్లీలో జరిగిన 90 వ ఇంటర్ పోల్ జనరల్ అసెంబ్లీలో 2000 మందికి పైగా విదేశీ ప్రతినిధులు పాల్గొనగా తీవ్రవాద కార్యకలాపాల మీద అంతర్జాతీయ చర్యలకు పూనుకోవాలన్న తీర్మాణంతో ముగియటాన్ని ఆయన ప్రస్తావించారు.

"తీవ్రవాద నిర్మూలన పట్ల ప్రభుత్వ పట్టుదల పదే పదే నిరూపితవ ఎవుతోంది. సర్జికల్ దాడి మొదలు బాలకోట్ దాడి దాకా అది చూశాం. మన సాయుధ దళాల చర్యల వలన జమ్ము కాశ్మీర్ లో తీవ్రవాద కార్యకలాపాలు తగ్గాయి. అదే విధంగా తీవ్రవాద కార్యకలాపాలకు నిధులందటాన్ని దాదాపు 94% తగ్గించగలిగాం" అన్నారు.

ఈశాన్య రాష్ట్రాల్లో శాంతి నెలకొల్పటానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలను కూడా మంత్రి సుదీర్ఘంగా ప్రస్తావించారు. ఈశాన్య భారతంలో 2014 నుంచి శాంతియుగం మొదలైందనితీవ్రవాద చొరబాట్లు 80 శాతం తగ్గగా పౌరుల మరణాలు 89 శాతం తగ్గాయన్నారు. దీనికి తోడు 2014 తరువాత దాదాపు 6 వేలమందికి పైగా తీవ్రవాదులు లొంగిపోయారన్నారు.

తీవ్రవాదాన్ని అదుపు చేయటానికి సాయుధ దాడులకు మించి చేయటానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అప్పుడే ప్రజలకు శాంతియుతమైన జీవితాన్ని అందించినట్టవుతుందన్నారు. శాంతి ఒప్పందాలు చేసుకోవటం ద్వారా కూడా ప్రభుత్వం ఎంతో ముందడుగు వేసిందని గుర్తు చేశారు. ఈ విషయానికున్న ప్రాధాన్యాన్ని వివరిస్తూ ప్రభుత్వం సంతకాలు చేసిన వివిధ శాంతి ఒప్పందాలను ప్రస్తావించారు.

కొన్నేళ్ళుగా ప్రభుత్వం చేపట్టిన సహాయక చర్యలను కూడా మంత్రి ప్రస్తావించారు. కష్టాల్లో ఉన్న భారతీయులను కాపాడటం ప్రభుత్వానికి అత్యంత ప్రాధానమని చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా చేపట్టిన చర్యలను ఏకరవుపెట్టారు.

కేవలం భారతీయులనే కాకుండా కష్టాల్లో ఉన్న ఇతరదేశాలవారికి కూడా సాయం అందించింది. 2016 లో 'ఆపరేషన్ సంకట్ మోచన' కింద దక్షిణ సూడాన్ నుంచి ఇద్దరు నేపాలీయులతో సహా 155 మందిని తీసుకొచ్చింది. 5000 మంది భారతీయులను 'ఆపరేషన్ మైత్రి' కింద నేపాల్ నుంచి తీసుకురాగా 170 మంది విదేశీయులు కూడా వారిలో ఉన్నారు. 'ఆపరేషన్ రాహత్' కింద 6710 మందిని యెమెన్ నుంచి తీసుకురాగా, వారిలో 1962 మంది విదేశీయులు. కష్టకాలంలో అందరినీ ఆదుకునే దేశంగా భారత్ కు ప్రపంచవ్యాప్తంగా పేరు వచ్చిందని మంత్రి వ్యాఖ్యానించారు.

దత్తత నిబంధనలు 2022 జారీ తర్వాత ఇప్పటి వరకు మొత్తం 691 మంది పిల్లల దత్తత తీసుకున్నారు

సెప్టెంబర్ 2022 నెలలో దత్తత నిబంధనలు నోటిఫికేషన్ వెలువడిన వెంటనే గత రెండు నెలల్లో దేశవ్యాప్తంగా జిల్లా మెజిస్ట్రేట్‌లు అనేక దత్తత ఉత్తర్వులు జారీ చేశారు. నోటిఫికేషన్ జారీ చేసిన తర్వాత నేటి వరకు మొత్తం 691 మంది పిల్లలను దత్తత తీసుకున్నారు. నోటిఫికేషన్ తేదీలో 905 దత్తత ఉత్తర్వులు పెండింగ్‌లో ఉన్నాయి. ఇప్పటి వరకు పెండింగ్ 617కి తగ్గింది. ఇప్పుడు కాబోయే పెంపుడు తల్లిదండ్రులు (ఖంఖ) లు తమ సొంత రాష్ట్రాలు/ప్రాంతాన్ని ఎంచుకోవచ్చు. ఒకే సామాజిక-సాంస్కృతిక పరిసరాలకు చెందిన పిల్లలు మరియు కుటుంబం ఒకరితో ఒకరు చక్కగా సర్దుబాటు చేసుకునేలా ఇది తప్పనిసరి చేయబడింది. 10.11.2022 నుండి మాడ్యూల్ అమలులోకి వచ్చింది మరియు అప్పటి నుండి 2745 భారతీయులు, 13 ప్రవాస భారతీయులు, 15 ఓవర్సీస్ కార్డ్ హోల్డర్ సిటిజన్స్ ఆఫ్ ఇండియా (ఞఅఎ), 38 మంది విదేశీయులు మరియు హిందూ అడాప్షన్ అండ్ మెయింటెనెన్స్ యాక్ట్ (ఊంఓం) కింద 5 కేసులు కొత్త మాడ్యూల్‌పై నమోదు చేయబడ్డాయి. దేశంలో దత్తతలను ప్రోత్సహించడానికి, దత్తత నిబంధనలు 2022లో ఒక కొత్త నిబంధన తప్పనిసరి చేయబడింది, ఇక్కడ వారి నిర్దేశిత రెఫరల్ సైకిల్స్‌లో పెంపుడు తల్లిదండ్రులను కనుగొనలేని పిల్లలలో, ఇప్పుడు సీనియారిటీతో సంబంధం లేకుండా భారతీయులు (ఖీఎ), ప్రవాస భారతీయులు (ఔఖీఎ), ఓవర్సీస్ కార్డ్ హోల్డర్ సిటిజన్స్ ఆఫ్ ఇండియా (ఞఅఎ), కాబోయే పెంపుడు తల్లిదండ్రులు (ఖంఖ) లకు దత్తత ఇస్తారు.ఈ చర్యను కాబోయే పెంపుడు తల్లిదండ్రులు (ఖంఖలు) స్వాగతించారు. నిబంధన కింద మొదటి రెఫరల్ 14.11.2022న అమలు చేయబడింది మరియు ఇప్పటివరకు 47 మంది పిల్లలు రిజర్వ్ చేయబడ్డారు. లేకుంటే ఈ పిల్లలను విదేశీ పెంపుడు తల్లిదండ్రులకు సూచించబడేవారు. హెచ్ ఏ ఏం ఏ మాడ్యూల్ 10.11.2022 నుండి అమలు చేయబడింది. హెచ్ ఏ ఏం ఏ కింద దత్తత తీసుకున్న మరియు పి

క్రిస్మస్ వేడుకలకు హాజరు కావాలని చర్చిల బిషప్‌లకు మంత్రి ఆహ్వానం

హైదరాబాద్, డిసెంబర్ 20: రాష్ట్ర ప్రభుత్వం తరుపున ఈనెల 21న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నిర్వహించనున్న క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనాలని పలు చర్చిల బిషప్‌లను ప్రభుత్వం ఆహ్వానించింది. ఈ మేరకు రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ మంగళవారం సికింద్రాబాద్ లోని మిలీనియం చర్చి హౌస్ కు వెళ్లి కార్డినల్ పూల అంటోని, సీ.ఎస్. ఎస్.ఐ.టీలో మెదక్ చర్చి బిషప్ పద్మారావును కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.

క్రిస్మస్ వేడుకల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ సహ పలువురు ప్రముఖులు పాల్గొంటున్నారని వారికి వివరించారు. ఈ సందర్భంగా ఆహ్వాన పత్రిక అందజేసేందుకు వచ్చిన మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను క్రిస్టియన్ పెద్దలు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ ఇమ్మానియేల్ , విక్టర్, ఇన్నారెడ్డి, తెలంగాణ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ రాజీవ్ సాగర్, శంకర్ లూక్, మైనారిటీ కార్పొరేషన్ ఎండీ క్రాంతి వెస్లీ, విద్యా స్రవంతి, రాయడన్ రోస్, భాస్కర్ అయ్యా,కుమార్, ఓరుగంటి ఆనంద్, ఆరేపల్లి రాజేందర్, అజిత్ భాను కిరణ్ తో పాటు పలు చర్చిల ఫాదర్లు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సేవలు వినియోగించుకోవలసిందే..

- ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కు పంపిన ఈసి

అమరావతి డిసెంబర్ 20 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ఏపీ సీఎంజగన్ తీసుకున్న నిర్ణయం బాగుందని.. ఒకవైపు ఉద్యోగులు చెబుతున్నారు. ఇక ఇది ఏ ఉద్దేశంతో తీసుకున్న నిర్ణయమైనా.. ఎన్నికల వేళ తమకు అనుకూలంగా మారుతుందని అధికార పార్టీ నేతలు చంకలు గుద్దుకున్నారు. అయితే.. అంతా అనుకున్నట్టు జరిగితే ఇబ్బంది ఉండేది కాదు. కానీ... అలా జరగలేదు. రివర్స్ అవుతోంది. కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను తిప్పికొట్టిందని సమాచారం.ఇంతకీ విషయం ఏంటంటే.. ఎన్నికల సమయంలో పోలింగ్ బూత్లలో కూర్చుని.. ఓటింగ్ ప్రక్రియను నిర్వహించేందుకు కొన్ని దశాబ్దాలుగా టీచర్ల సేవలను వినియోగిస్తున్నారు.అదేసమయంలో ఇతర విభాగాల కు చెందిన ఉద్యోగులను కూడా వాడుకుంటున్నారు. వీరికి ప్రత్యేకంగా కేంద్ర ఎన్నికల సంఘం ఉంచి రోజుకు ఇప్పటి వరకు ఉన్న లెక్కల ప్రకారం రూ. 1500 వేతనంగాను రూ. 400 ఇతర అలవెన్సులుగాను ఇస్తున్నారు.

అయితే తమకు ఎన్నికల విధులు వద్దని.. కొన్నాళ్లుగా ఏపీలో ఉద్యోగులు ఉపాధ్యాయులు కోరుతున్నారు. కానీ ఎన్నిక లసమయంలో మాత్రం.. ఆయా విధులు నిర్వహించేందుకు అంతో ఇంతో పరిజ్ఞానం ఉన్న వారు కావాలి. పైగా చదువుకున్న వారే అవసరం. ఇంత మందిని సమకూర్చడం అంటే ఏ ప్రభుత్వానికి సాధ్యంకాదు. అందుకే.. వారు వద్దన్నా.. అన్ని రాష్ట్రాల్లోనూ ఉపాధ్యాయులనే ఈ విధులకు కేటాయిస్తున్నారు.ఇక ఏపీలో ఇటీవల జగన్ ప్రభుత్వం వీరిని ఆ ఎన్నికల విధుల నుంచి తప్పించింది. ప్రభుత్వంపై వ్యతిరేకతతో ఉన్నారని.. ఈ క్రమంలో వారికి ఎన్నికలవిధులు అప్పగిస్తే.. తమ పుట్టి ముంచుతారని భావించిన వైసీపీ సర్కారు.. వారి డిమాండ్నే అడ్డు పెట్టుకుని.. స్వామి కార్యం.. స్వకార్యం అన్నట్టుగా పక్కన పెట్టింది. ఇదే నిర్ణయాన్ని కేంద్ర ఎన్నికల సంఘానికి పంపించింది.

అయితే.. అక్కడి అధికారులు.. 'ఇలా కుదరదు. ఉపాధ్యాయుల సేవలను భర్తీ చేయగల యంత్రాంగం ఈసీ దగ్గరలేదు. సో.. వారినే ఎన్నికల విధులకు కేటాయించాలి" అని తిరుగు టపాలో సమాధానం ఇచ్చినట్టు సమాచారం. అయితే..యధాలాపంగా.. వైసీపీ సర్కారు ఈ ఆదేశాలను కూడా తొక్కి పెట్టిందనే టాక్ వినిపిస్తోంది. మరి దీనిపై వైసీపీ ప్రభుత్వం ఏం చేస్తుందో చూడాలి.

సీఎం కేసీఆర్‌తో సమావేశమైన పంజాబ్ సీఎం

హైదరాబాద్, డిసెంబర్ 20:ప్రగతి భవన్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్‌తో పంజాబ్ సీఎం భగవంత్ మాన్ మంగళవారం సాయంత్రం సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో దేశంలోని ప్రస్తుత రాజకీయాలతో పాటు పలు అంశాలపై చర్చిస్తున్నట్లు సమాచారం. పలు కార్యక్రమాల నిమిత్తం ఇవాళ మధ్యాహ్నం సీఎం భగవంత్ మాన్ హైదరాబాద్ నగరానికి వచ్చిన విషయం విదితమే.

భారత రాష్ట్ర సమితి పార్టీ కేంద్ర కార్యాలయాన్ని కేసీఆర్ ఢిల్లీలో ఇటీవలే ప్రారంభించిన సంగతి తెలిసిందే. నాటి నుంచి పలు రాష్ట్రాలకు చెందిన ఆయా పార్టీల నాయకులు, రైతు సంఘాల నేతలు కేసీఆర్‌తో సమావేశమవుతున్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం తీసుకుంటున్న రైతు వ్యతిరేక నిర్ణయాలు, ఇతర అంశాలపై చర్చిస్తున్నారు. బీజేపీపై పోరాటం విషయంలో కేసీఆర్‌కు పలువురు నేతలు మద్దతు తెలుపుతున్నారు.

24న పంజాబ్ స్పీకర్ రాక

పంజాబ్ శాసనసభ స్పీకర్ సర్దార్ కుల్తార్‌సింగ్ సంధ్వాన్ ఈ నెల 24న తెలంగాణకు రానున్నారు. ఆయనతోపాటు డిప్యూటీ స్పీకర్ జైకిషన్ సింగ్ రౌరీ, రాజ్యసభ సభ్యుడు విక్రమ్‌జీత్ సింగ్ సాహ్నీ, ఎమ్మెల్యే కుల్వంత్ సింగ్ పండోరి, మరో ఇద్దరు కూడా హైదరాబాద్‌కు రానున్నారు.

తెలంగాణ రచయితల సంఘం

ఆహ్వానం

24.12.2022 శనివారం మధ్యాహ్నం 1.30 గంటలకు సుందరయ్య విజ్ఞాన కేంద్రం మొదటి అంతస్తు హాలు, బాగ్ లింగంపల్లి, హైదరాబాదు.

తెలుగుభాష - ఆధిపత్యాలు

సదస్సు

ఆహ్వానం : కందుకూరి శ్రీరాములు
తెరసం జంట నగరాల శాఖాధ్యక్షులు

అధ్యక్షత : డా. నాళేశ్వరం శంకరం
తెరసం రాష్ట్ర అధ్యక్షులు

ప్రస్తావన : డా. వి. శంకర్
తెరసం రాష్ట్రప్రధాన కార్యదర్శి

ప్రసంగాలు :

1. తెలుగుభాష-సాహిత్య ప్రభావం
ఆచార్య రాచపాళెం చంద్రశేఖర రెడ్డి
ప్రముఖ సాహిత్య విమర్శకులు
2. తెలుగు-వివిధ భాషలు-ఆధిపత్యాలు
డా. నలిమెల భాస్కర్
ప్రముఖ భాషావేత్త
3. తెలుగుభాష-ప్రసార మాధ్యమాలు-ప్రభావాలు
డా. కె. శ్రీనివాస్
సంపాదకులు, ఆంధ్రజ్యోతి
4. భాషాధిపత్యాలు-ఉద్యమాలు-తెలుగు
డా. నందిని సిధారెడ్డి
ప్రముఖ కవి

మీరు తప్పక రావాలని మనవి.

--- తెలంగాణ రచయితల సంఘం

జమ్ము & కశ్మీర్‌లోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 20:కేంద్ర గణాంకాలు ఉ కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖ (ఎంవోఎస్‌పీఐ) నిర్వహించే కాలానుగత సిబ్బంది సర్వే (పీఎల్ఎఫ్ఎస్) ద్వారా ఉద్యోగిత, నిరుద్యోగితకు సంబంధించిన సమాచారాన్ని 2017-18 నుంచి సేకరించడం జరుగుతోంది. సర్వే కాలం జులై నుంచి తర్వాతి ఏడాది జూన్ వరకు ఉంటుంది. తాజాగా అందుబాటులో ఉన్న వార్షిక పీఎల్ఎఫ్ఎస్ నివేదికల ప్రకారం, జమ్ముడకశ్మీర్‌లో అంచనా వేసిన నిరుద్యోగిత శాతం (యూఆర్) 2019-20, 2020-21 మధ్య వరుసగా 6.7%, 5.9%గా ఉంది. జమ్ముడకశ్మీర్‌లో నిరుద్యోగ శాతం తగ్గుతోందని ఇది తెలియజేస్తోంది.

ఉద్యోగ కల్పనతో పాటు ఉపాధిని మెరుగుపరచడం ప్రభుత్వ ప్రాధాన్యత. దీని ప్రకారం, దేశంలో ఉపాధి కల్పన కోసం భారత ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టింది. వ్యాపారాలకు ప్రోత్సాహం అందించడానికి, కొవిడ్-19 ప్రతికూల ప్రభావాన్ని తగ్గించడానికి ఆత్మనిర్భర్ భారత్ ప్యాకేజీని ప్రకటించింది. ఈ ప్యాకేజీ కింద, రూ.27 లక్షల కోట్లకు పైగా ఎక్కువ ఆర్థిక ఉద్దీపనలను ప్రభుత్వం అందిస్తోంది. దేశాన్ని స్వావలంబనగా మార్చడానికి, ఉపాధి అవకాశాలను సృష్టించడానికి వివిధ దీర్ఘకాలిక పథకాలు/కార్యక్రమాలు/విధానాలు ఈ ప్యాకేజీలో ఉంటాయి.

కొవిడ్-19 మహమ్మారి సమయంలో ఏర్పడిన వ్యాపార నష్టాలను పూడ్చుకోవడానికి, కొత్త ఉపాధిని కల్పించేలా యజమానులను ప్రోత్సహించడానికి ఆత్మనిర్భర్ భారత్ రోజ్‌గార్ యోజన (ఏబీఆర్‌వై) 2022 అక్టోబర్ 1 నుంచి అమల్లోకి వచ్చింది. లబ్ధిదారుల నమోదుకు గడువు తేదీ 31-03-2022. ఈ పథకం ప్రారంభం నుంచి 28-11-2022 వరకు, పథకం కింద 60.13 లక్షల మంది లబ్ధిదారులకు రూ.7,855.07 కోట్ల ప్రయోజనం అందించారు. 28-11-2022 వరకు ఈ పథకం కింద జమ్ముడకశ్మీర్‌లో 19.34 వేల మంది లబ్ధిదారులకు రూ.35.39 కోట్ల ప్రయోజనాలు అందాయి.

కొవిడ్-19 మహమ్మారి సమయంలో దెబ్బతిన్న వీధి వ్యాపారులు తమ వ్యాపారాలను పునఃప్రారంభించేలా వడ్డీ రహిత రుణాలు అందించేందుకు 2022 జూన్ 01 నుంచి 'ప్రధాన మంత్రి స్ట్రీట్ వెండార్స్ ఆత్మనిర్భర్ నిధి'ని (పీఎం స్వనిధి పథకం) కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోంది. 02-12-2022 నాటికి ఈ పథకం కింద రూ.4,378 కోట్ల విలువైన 37.68 లక్షల రుణాలను ఇచ్చారు. 02.12.2022 నాటికి ఈ పథకం కింద జమ్ముడకశ్మీర్‌లో 17.95 వేల రుణాలు పంపిణీ చేయబడ్డాయి.

ప్రధాన మంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం (పీఎంఈజీపీ), మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (నరేగా), పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన (డీడీయూ-జీకేవై), దీన్ దయాళ్ అంత్యోదయ యోజన-జాతీయ పట్టణ జీవనోపాధి మిషన్ (డే-ఎన్‌యూఎల్ఎం) వంటి భారీ పెట్టుబడులు, వ్యయంతో కూడిన ప్రాజెక్టులు, పథకాలను ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది.

స్వయం ఉపాధి కల్పన కోసం ప్రధాన మంత్రి ముద్ర యోజనను (పీఎంఎంవై) కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది. పీఎంఎంవై కింద రూ.10 లక్షల వరకు పూచీకత్తు రహిత రుణాలు అందిస్తారు. సూక్ష్మ/చిన్న వ్యాపార సంస్థలకు, వ్యక్తులకు వ్యాపార కార్యకలాపాలను ప్రారంభించడానికి లేదా విస్తరించేందుకు ఇవి వీలు కల్పిస్తాయి. 25-11-2022 వరకు, 37.76 కోట్ల రుణ ఖాతాల్లోకి రూ.15.56 లక్షల కోట్లను ఈ పథకం కింద పంపిణీ చేశారు. 2022-23లో (25-11-2022 వరకు), జమ్ముడకశ్మీర్‌లో ఈ పథకం కింద 1.89 లక్షల రుణ ఖాతాలకు రూ.4,209.69 కోట్లు అందించారు.

రూ.1.97 లక్షల కోట్లతో, 2021-22 నుంచి 5 సంవత్సరాల కాలానికి ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకాల (పీఎల్ఐ) పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది. ఇది 60 లక్షల కొత్త ఉద్యోగాలను సృష్టించే అవకాశం ఉంది. ఈ కార్యక్రమాలన్నీ సమష్టిగా బహుళ ప్రయోజనాలతో మధ్య-దీర్ఘకాలంలో ఉపాధిని సృష్టిస్తాయని భావిస్తున్నారు.

ఆర్థిక వృద్ధి, స్థిరమైన అభివృద్ధిలోకి మారేందుకు తీసుకొచ్చిన కార్యక్రమం పీఎం గతి శక్తి. రహదారులు, రైల్వేలు, విమానాశ్రయాలు, ఓడరేవులు, ప్రజా రవాణా, జలమార్గాలు, సరకు రవాణా అనే ఏడు ఇంజిన్ల ద్వారా ఈ విధానం నడుస్తోంది. శుద్ధ ఇంధనం, అందరి ప్రయత్నం అన్న విధానాలతో, భారీగా ఉద్యోగాలు ఉ వ్యవస్థాపక అవకాశాలను ఈ కార్యక్రమం అందిస్తుంది.

ఈ కార్యక్రమాలతో పాటు మేక్ ఇన్ ఇండియా, స్టార్ట్-అప్ ఇండియా, స్టాండ్-అప్ ఇండియా, డిజిటల్ ఇండియా, హౌసింగ్ ఫర్ ఆల్ మొదలైన కీలక ప్రభుత్వ ప్రభుత్వ పథకాలు కూడా ఉపాధి అవకాశాలను సృష్టించే దిశగా అమలవుతున్నాయి.లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానం రూపంలో ఈ సమాచారాన్ని కార్మిక ఉపాధి శాఖ సహాయ మంత్రి శ్రీ రామేశ్వర్ తెలి ఇవాళ అందించారు.

ఏటీఎల్ మారథాన్ 2022-23: అటల్ ఇన్నోవేషన్ మిషన్‌కు దరఖాస్తుల ఆహ్వానం

న్యూఢిల్లీ, డిసెంబర్ 20:అటల్ ఇన్నోవేషన్ మిషన్ (ఏఐఎం) నీతి ఆయోగ్‌లు ఈరోజు ఏఐఎం యొక్క అటల్ టింకరింగ్ ల్యాబ్స్ ప్రోగ్రామ్ కింద ఫ్లాగ్‌షిప్ ఇన్నోవేషన్ ఛాలెంజ్ అయిన 'ఏటీఎల్ మారథాన్ 2022-23' కోసం దరఖాస్తుల ప్రక్రియను ప్రారంభించాయి.

ఏటీఎల్ మారథాన్ అనేది భారతదేశ వ్యాప్తంగా యువ ఆవిష్కర్తలకు అవకాశం అందిస్తుంది. తద్వారా వారు జాతీయ స్థాయి ఆవిష్కరణలతో పాటు సమాజంలోని సమస్యలకు వినూత్న పరిష్కారాలను వర్కింగ్ ప్రోటోటైప్‌లు లేదా కనీస ఆచరణీయ ఉత్పత్తి (ఎంవీపీ) రూపంలో అభివృద్ధి చేయవచ్చు.మారథాన్ యొక్క గత ఎడిషన్ 7000పైగా ఆవిష్కరణలను చూసింది. వాటిలో టాప్ 350 భారతదేశంలోని ప్రముఖ కంపెనీలతో ఇంటర్న్‌షిప్ అవకాశాలు, ఏఐఎం,నీతిఆయోగ్ నుండి బహుమతులు మరియు సర్టిఫికేట్‌లను పొందాయి. ఈ సంవత్సరం ఏటీఎల్ మారథాన్ మరింత పెద్దదిగా మరియు గొప్పగా ఉండబోతోంది.

ఏటీఎల్ మారథాన్ ఈ ఎడిషన్ యొక్క థీమ్ "ఇండియాస్ జీ20 ప్రెసిడెన్సీ". భారతదేశం ఈ సంవత్సరం జీ20 అధ్యక్ష బాధ్యతలు స్వీకరించినందున ఏఐఎం దృష్టి సారించే సంబంధిత రంగాలలో అంతర్జాతీయంగా సంబంధిత సమస్యలపై సిఫార్సులను ప్రేరేపించే జీ20 వర్కింగ్ గ్రూప్ ఆధారంగా సమస్య ప్రకటనలను రూపొందించింది.

వివిధ రంగాలలోని ప్రపంచ సమస్యలను పరిష్కరించడం ద్వారా మెరుగైన భారతదేశం కోసం మాత్రమే కాకుండా ప్రపంచానికి ఆవిష్కరణలు చేయడానికి విద్యార్థులకు భారీ అవకాశాన్ని సృష్టించడం దీని ఆలోచన. ఇది భారతదేశానికి ప్రత్యేక స్థానిక మరియు ప్రపంచ సమస్యలను పరిష్కరించడానికి విద్యార్థులకు ఒక ప్రత్యేక అవకాశం.

ఈ సంవత్సరం విద్యార్థులు పేర్కొన్న థీమ్‌లు కాకుండా ప్రాంతాలలో ప్రాజెక్ట్‌లను సమర్పించే అవకాశం ఉంది. విద్యార్థులు ఇచ్చిన సమస్య ప్రకటనలకు భిన్నంగా స్థానిక కమ్యూనిటీ సమస్యలను పరిష్కరించగలరు.

ఏటీఎల్ మారథాన్ 2022-23 హిందీలో కూడా అందుబాటులో ఉంది. విద్యార్థులు ఏటీఎల్ మారథాన్ గురించిన అన్ని వివరాలను ఇంగ్లీష్ ఉ హిందీలో పొందవచ్చు మరియు రెండు భాషలలో వారి ఎంట్రీలను సమర్పించవచ్చు.

అగ్రశ్రేణి జట్లు స్టూడెంట్ ఇన్నోవేటర్ ప్రోగ్రామ్ ద్వారా భారతదేశంలోని ప్రముఖ కార్పొరేట్‌లు ఉ ఇంక్యుబేషన్ సెంటర్‌లతో ఇంటర్న్‌షిప్ అవకాశాన్ని పొందుతాయి.ఏఐఎం, నీతి ఆయోగ్ నుండి సర్టిఫికేట్లు మరియు మరెన్నో ఉత్తేజకరమైన అవకాశాలను పొందుతాయి.

ఛాలెంజ్‌ను ఆవిష్కరించిన ఏఐఎం మిషన్ డైరెక్టర్ డాక్టర్ చింతన్ వైష్ణవ్ మాట్లాడుతూ "ఇది మనందరికీ ఉత్తేజకరమైన క్షణం. మేము గత మారథాన్‌ల నుండి కొన్ని అద్భుతమైన ఆవిష్కరణలను చూశాము మరియు ఈ సంవత్సరం కూడా మేము కొన్ని ఉత్తేజకరమైన ఆవిష్కరణలను చూస్తాము. విద్యార్థుల కోసం ఏటీఎల్ మారథాన్ అనేది ఒక గొప్ప బృందాన్ని నిర్మించడం నుండి జాతీయ ప్రాముఖ్యత కలిగిన సమస్యను పరిష్కరించడం వరకు ఒక గొప్ప ప్రయాణం" అని తెలిపారు.

ఈ సంవత్సరం థీమ్ యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ జీ20 ప్రపంచ సంబంధిత సమస్యల నుండి ఉద్భవించిన సమస్యల ప్రకటనలపై విద్యార్థులు కృషి చేస్తారని, ఈ సంవత్సరం మారథాన్ చాలా కీలకమైనదిగా ఉంటుందని ఆయన అన్నారు. విద్యార్థులు ముందుకు వచ్చి ఈ సువర్ణావకాశంలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు.

సిద్దిపేట జిల్లాలో రూ. 300 కోట్లతో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ : మంత్రి హరీశ్‌రావు

సిద్దిపేట, డిసెంబర్ 20: సిద్దిపేట జిల్లాలో రూ. 300 కోట్లతో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని నిర్మిస్తున్నట్లు రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీశ్‌రావు స్పష్టం చేశారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో మంత్రి హరీశ్‌రావు పాల్గొని మాట్లాడారు. జిల్లాలో ఆయిల్ పామ్ సాగు పెంచేలా కృషి చేయాలని మంత్రి సూచించారు. అవసరమైతే సత్తుపల్లి వెళ్లి ఆయిల్ పామ్ సాగును పరిశీలించాలని చెప్పారు. ఆయిల్ పామ్ సాగు వల్ల లక్షా 20 వేల కనీస లాభం వస్తుందన్నారు. ఆయిల్ పామ్ సాగు చేసిన రైతులు సత్తుపల్లిలో బహుళ అంతస్తులు నిర్మించుకుని, కార్లు కొన్నారని గుర్తు చేశారు. సిద్దిపేట జిల్లాలో 7 వేల ఎకరాలు ఆయిల్ పామ్ సాగు పూర్తయిందన్నారు. ఆయిల్ పామ్ సాగుకు ప్రభుత్వం ఎకరానికి రూ. లక్ష సబ్సిడీ ఇస్తుందని స్పష్టం చేశారు.

గజ్వేల్ రెక్ పాయింట్ ఉన్న దృష్ట్యా ఎరువుల విషయంలో అధికారులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. మధ్యప్రదేశ్‌లో ఎరువులు దొరక్క లైన్‌లో నిల్చుని ఏడుగురు రైతులు చనిపోయారని గుర్తు చేశారు. డీఏపీ ఎరువు ఇబ్బంది ఉంటే తన దృష్టికి తీసుకురండి, ఎక్కడ కూడా ఎరువుల కొరత లేకుండా చూడాలన్నారు. వచ్చే నెల నుండి బోరు బావుల్లో వరి పంటకు నీరు కొరత ఏర్పడుతుంది. కావున ముందస్తుగా మల్లన్న సాగర్‌లో 15 టీఎంసీ, రంగనాయక సాగర్‌లో 3 టీఎంసీల నీరు నింపి ఉంచన్నారు.

ఈ సమావేశంలో జడ్పీ చైర్మన్ రోజా శర్మ, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు, ఎమ్మెల్సీ ఫారుఖ్ హుస్సేన్, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

వందేభారతం నృత్య ఉత్సవ్ 2023 గ్రాండ్ ఫినాలే జాతీయ స్థాయి పోటీకి ఎంపికైన 980 మంది నృత్యకారులు

న్యూఢిల్లీ, డిసెంబర్ 20:గ్రాండ్ ఫినాలే కార్యక్రమానికి 20 డిసెంబర్, 2022 సాయంత్రం మరో వేడుక కూడా జరుగుతుంది. దీనికి లోక్‌సభ స్పీకర్ శ్రీ ఓమ్ బిర్లాతో పాటు కేంద్ర సాంస్కృతిక, పర్యాటక మరియు ఈశాన్య ప్రాంత మంత్రి శ్రీ జి.కిషన్‌రెడ్డి హాజరవుతారు;

వందే భారతం నృత్య ఉత్సవ్ 2023 అనేది రిపబ్లిక్ డే సెలబ్రేషన్ 2023 ఆధ్వర్యంలో రక్షణ మంత్రిత్వ శాఖ తరపున సాంస్కృతిక మంత్రిత్వ శాఖ నిర్వహిస్తున్న నృత్య పోటీ కార్యక్రమం.

సాంస్కృతిక మంత్రిత్వ శాఖ వందే భారతం నృత్య ఉత్సవ్ 2023 యొక్క రెండు రోజుల జాతీయ స్థాయి పోటీని (గ్రాండ్ ఫైనల్) నిర్వహించింది. డిసెంబర్ 19న న్యూఢిల్లీలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో మొదటిరోజు పోటీ జరిగింది. మరో పోటీని డిసెంబర్ 20వ తేదీన నిర్వహిస్తున్నారు. ఈ జాతీయ స్థాయి పోటీ (గ్రాండ్ ఫినాలే)లో పాల్గొనే ందుకు 980 మంది నృత్యకారులు ఎంపికయ్యారు.

శ్రద్ధ మరియు అదితి, భారత నాట్యం(కర్ణాటక)

గ్రాండ్ ఫినాలే 20 డిసెంబర్, 2022 సాయంత్రం ఓ ప్రత్యేక ఫంక్షన్‌ను కలిగి ఉంటుంది. దీనికి లోక్‌సభ స్పీకర్ శ్రీ ఓమ్ బిర్లాతో పాటు కేంద్ర సాంస్కృతిక, పర్యాటక మరియు ఈశాన్య ప్రాంత మంత్రి శ్రీ జి.కిషన్‌రెడ్డి; సాంస్కృతిక మరియు పార్లమెంటరీ వ్యవహారాల సహాయ మంత్రి శ్రీ అర్జున్ రామ్ మేఘ్వాల్; సాంస్కృతిక మరియు విదేశీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి శ్రీ మీనాక్షి లేఖి మరియు రక్షణ శాఖ సహాయ మంత్రి శ్రీ అజయ్ భట్ హాజరవుతారు.వందే భారతం నృత్య ఉత్సవ్ 2023 అనేది 2023 రిపబ్లిక్ డే వేడుకల ఆధ్వర్యంలో సాంస్కృతిక మంత్రిత్వ శాఖ మరియు రక్షణ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నృత్య పోటీ కార్యక్రమం. ఈ పోటీ 3 దశల్లో అంటే రాష్ట్ర-యూటీ స్థాయి, జోన్ స్థాయి మరియు జాతీయ స్థాయిలో జరుగుతుంది,

ఫోక్/ట్రైబల్, క్లాసికల్ మరియు కాంటెంపరరీ/ఫ్యూజన్ శైలులలో 17-30 సంవత్సరాల మధ్య వయస్సు గల వారి నుండి 15 అక్టోబర్ 2022 నుండి నవంబర్ 10వ తేదీ వరకు ఎంట్రీలు కోరబడ్డాయి. రాష్ట్ర-యూటీ స్థాయి మరియు జోనల్ స్థాయి పోటీలను 17 నవంబర్ నుండి 10 డిసెంబర్ 2022 వరకు సాంస్కృతిక మంత్రిత్వ శాఖలోని ఏడు జోనల్ సాంస్కృతిక కేంద్రాలు నిర్వహించాయి.

ఫైనలిస్టుల నుండి ఎంపిక చేయబడిన 500 మంది నృత్యకారులు 2023 గణతంత్ర దినోత్సవం సందర్భంగా 'నారీ శక్తి' థీమ్‌పై గొప్ప సాంస్కృతిక ప్రదర్శనను ప్రదర్శిస్తారు. ఇందుకోసం ప్రఖ్యాత కొరియోగ్రాఫర్‌లు, స్వరకర్తలు, రచయితలు మరియు సృజనాత్మక డిజైనర్‌లతో కూడిన సృజనాత్మక బృందం సాంస్కృతిక ప్రదర్శనను రూపొందించడానికి నిమగ్నమై ఉంది.

రూ.కోటి విలువైన ఎర్రచందనం దుంగలు స్వాధీనం

అమరావతి డిసెంబర్ 20:ఏపీలోని చిత్తూరు, తిరుపతి జిల్లాలో ఎర్రచందనాన్ని స్మగ్లర్ల నుంచి కాపాడేందుకు పోలీసులు విస్తృతంగా దాడులు, తనిఖీలు నిర్వహిస్తున్నారు. దీంట్లో భాగంగా ప్రత్యేక టాస్క్‌ఫోర్సు పోలీసులు బృందాలుగా వీడిపోయి అనుమానితులను ప్రశ్నిస్తున్నారు. రెండురోజులుగా ఈ దాడుల్లో 15 మంది ఎర్రచందనం స్మగ్లర్లను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి సుమారు రూ. కోటి విలువైన 127 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు.

వీరి వద్ద నుంచి ఆరు ద్విచక్రవాహనాలను సైతం స్వాధీనం చేసుకున్నామని టాస్క్‌ఫోర్స్ ఎస్పీ వెల్లడించారు. చెన్నైకి చెందిన మురుగన్ స్మగ్లింగ్ చేస్తున్నట్లు విచారణలో తేలిందని తెలిపారు. ఎర్రచందనం స్మగ్లింగ్‌కు పాల్పడేవారిపై పీడీ యాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు.

కుట్టి వెల్లోడీ ఆస్పత్రికి..రూ.11.6 కోట్లు మంజూరు

హైదరాబాద్, డిసెంబర్ 20: సీతాఫల్‌మండిలోని కుట్టి వెల్లోడీ ప్రభుత్వ ఆస్పత్రి (అర్బన్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్)లో నూతన భవనాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.11.6 కోట్లు మంజూరు చేసిందని డిప్యూటీ స్పీకర్ తీగుళ్ల పద్మారావుగౌడ్ తెలిపారు. దీనికి సంబంధించిన ఉత్తర్వులను సైతం ప్రభుత్వం జారీ చేసిందని చెప్పారు. ఆస్పత్రిలోని భవనాలు శిథిల స్థితికి చేరుకోవడంతో నూతన భవన నిర్మాణానికి ప్రభుత్వం ఆమోద ముద్ర వేసిందని వివరించారు. సికింద్రాబాద్ నియోజకవర్గం పరిధిలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనులను ఆయన సోమవారం పరిశీలించారు. రూ.6 కోట్లతో లాలాపేటలో నిర్మిస్తున్న స్విమ్మింగ్ పూల్, రూ. 6 కోట్లతో లాలాపేటలో నిర్మిస్తున్న మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్, అడ్డగుట్టలో రూ.2.25 కోట్లతో నిర్మిస్తున్న ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులను పరిశీలించారు.

అనంతరం కుట్టి వెల్లోడీ ఆస్పత్రిని సందర్శించి రోగులకు అందుతున్న వైద్యసేవలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో పద్మారావుగౌడ్ మాట్లాడుతూ రోజూ కనీసం పది మంది గర్భిణులు, సుమారు 200 మంది సాధారణ రోగులకు ఓపీ సేవలు, ఉచితంగా మందులు అందుతున్నాయని తెలిపారు. సుమారు 900 గజాల స్థలంలో ఉన్న ఈ ఆసుపత్రిని కార్పొరేట్ ఆస్పత్రులకు ధీటుగా తీర్చిదిద్దే లక్ష్యంతో నూతన భవన నిర్మాణానికి తాము ప్రతిపాదనలు పంపగా.. ప్రభుత్వం రూ.11.6 కోట్లు మంజూరు చేస్తూ జీవో విడుదల చేసిందని చెప్పారు. తమ అభ్యర్థనకు వెంటనే స్పందించిన వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు.

ఆసుపత్రిలో నూతన భవనాల నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. తాత్కాలికంగా ఆసుపత్రిని తరలించేందుకు సహకరించాలని రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్‌లను కోరారు. త్వరితగతిన ఆస్పత్రి భవనాలను నిర్మించి, ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ విభాగాల అధికారులతో పాటు బీఆర్ఎస్ యువ నేతలు కిశోర్‌కుమార్, కిరణ్‌కుమార్, రామేశ్వర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సంత్ గాడ్గేబాబా 66వ వర్ధంతి వేడుకలు

హైదరాబాద్ డిసెంబర్ 20 (ఎక్స్ ప్రెస్ న్యూస్);సంత్ గాడ్గేబాబా 66 వ 66 వ

తగ్గుతున్న మొబైల్ వినియోగదారుల సంఖ్య.. నంబర్ వన్ స్థానంలో జియో

హైదరాబాద్, డిసెంబర్ 20: దేశంలో మొబైల్ వినియోగదారుల సంఖ్య నిరంతరం తగ్గుతున్నది. గత రెండు నెలల్లో 54.77 లక్షల మంది మొబైల్ ఫోన్లకు దూరమయ్యారు. అయినప్పటికీ జియో సంస్థనే నంబర్ వన్ స్థానంలో కొనసాగుతున్నది. రిలయన్స్, ఎయిర్‌టెల్‌కు కొత్త వినియోగదారులు పెరుగుతుండటం విశేషం. రెండో స్థానంలో ఎయిర్‌టెల్ కొనసాగుతున్నది. ఈ ఏడాది అక్టోబర్ నెలనాటికి దేశంలో మొబైల్ వినియోగదారుల సంఖ్య 114.36 కోట్లుగా ఉన్నది.

టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) తెలిపిన వివరాల ప్రకారం.. ఆగస్టు నెలలో దాదాపు 114.91 కోట్ల మంది మొబైల్ వినియోగదారులు ఉండగా.. సెప్టెంబర్ నెలలో ఈ సంఖ్య 36.64 లక్షలు తగ్గి 114.54 కోట్లకు చేరింది. ఇదే సమయంలో అక్టోబర్ నెలలో 18.13 లక్షల మంది మొబైల్ వినియోగదారులు తగ్గారు. కాగా, టెలికాం రంగంలో రిలయన్స్ జియో తన ఆధిపత్యాన్ని కొనసాగిస్తూ నంబర్ వన్ స్థానంలో కొనసాగుతున్నది. అక్టోబర్‌లో జియో నెట్‌వర్క్‌కు 14.14 లక్షల మంది కొత్త వినియోగదారులు చేరారు. దీంతో జియో నెట్‌వర్క్ వినియోగదారుల సంఖ్య 42.13 కోట్లకు పెరిగింది. ఇదే సమయంలో అక్టోబర్‌లో భారతీ ఎయిర్‌టెల్‌కు 8.5 లక్షల మంది కొత్త వినియోగదారులు చేరడంతో.. ఎయిర్‌టెల్ సబ్‌స్క్రైబర్ల సంఖ్య 36.50 కోట్లకు పెరిగింది.

వొడాఫోన్ ఐడియా వినియోగదారుల సంఖ్య క్రమంగా క్షీణిస్తున్నది. వొడాఫోన్ ఐడియా కంపెనీకి చెందిన 35.09 లక్షల మంది వినియోగదారులు అక్టోబర్‌లో నెట్‌వర్క్‌ను వదులుకున్నారు. దాంతో కంపెనీ మొత్తం వినియోగదారుల సంఖ్య 24.56 కోట్లకు పడిపోయింది. కాగా, బీఎస్ఎన్ఎల్ వినియోగదారులు 5.92 లక్షల మంది తగ్గగా.. ప్రస్తుతం బీఎస్ఎన్ఎల్ వద్ద 10.86 లక్షల మంది వినియోగదారులున్నారు.

భారత్ జోడో యాత్రపై కమల్ నాథ్ కుమారుడి కీలక వ్యాఖ్యలు

భోపాల్, డిసెంబర్ 20: వరుస పరాజయాలు, అంతర్గత విభేదాలు, నేతల నిష్క్రమణలతో సంక్షోభం ఎదుర్కొంటున్న కాంగ్రెస్ పార్టీకి తాజాగా కీలక నేత వ్యాఖ్యలు ఇబ్బందికలిగించేలా ఉన్నాయి. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర కంటే తన ర్యాలీలకే ప్రజల నుంచి మెరుగైన స్పందన వస్తోందని కాంగ్రెస్ నేత, ట్రబుల్‌షూటర్ కమల్‌నాథ్ కుమారుడు నకుల్ నాథ్ వ్యాఖ్యానించారు.

రాహుల్ పాదయాత్ర సందర్భంగా మధ్యప్రదేశ్‌లో ఏర్పాటుచేసిన సభలకు వచ్చిన జనం కంటే తన ర్యాలీలకే ప్రజల నుంచి మెరుగైన ఆదరణ లభించిందని నకుల్‌నాథ్ పేర్కొన్న వీడియోను పలువురు బీజేపీ నేతలు షేర్ చేశారు. రాహుల్ గాంధీతో కలిసి తాను మధ్యప్రదేశ్ అంతా తిరిగానని, అయితే బెరసియాలో భారత్ జోడో యాత్ర కంటే తన సభకే ఎక్కువ మంది ప్రజలు హాజరయ్యారని ఇక్కడి వారికి తాను చెప్పదలుచుకున్నానని నకుల్ నాథ్ ఈ క్లిప్‌లో చెబుతుండటం వినిపించింది.

మధ్యప్రదేశ్ మాజీ సీఎం కమల్‌నాథ్ కుమారుడు నకుల్ నాథ్ వీడియోను బీజేపీ ప్రతినిధి షెజాద్ పూనావాలా షేర్ చేస్తూ కాంగ్రెస్ అగ్రనేతపై మండిపడ్డారు. రాహుల్ గాంధీని నేతగా కాంగ్రెస్ నేతలే పరిగణించడం లేదని, అలాంటప్పుడు దేశ ప్రజలు, ఇతర భాగస్వామ్య పక్షాలు రాహుల్‌ను ఎందుకు సీరియస్‌గా తీసుకుంటాయని ప్రశ్నించారు. నకుల్ నాథ్ చింద్వారా లోక్‌సభ నియోజకవర్గం నుంచి పార్లమెంట్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

జర్నలిస్ట్ ప్రవర్తన నియమావళి ఉల్లంఘించిన మీడియా పై చర్యలు

- పార్లమెంట్లో ఎంపీ ఆదాల అడిగిన ప్రశ్నకు మంత్రి సమాదానం

న్యూ దిల్లీ డిసెంబర్ 20 (ఎక్స్ ప్రెస్ న్యూస్);దేశంలో నకిలీ వార్తల నియంత్రణకు ఏ విధమైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేశారని నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి మంగళవారం పార్లమెంట్లో ప్రశ్నించారు. నకిలీ వార్తలను ప్రసారం చేసినందుకు ఏ విధమైన చర్యలు తీసుకున్నారని కూడా అడిగారు. కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్ దీనికి రాతపూర్వకంగా సమాధానం ఇస్తూ నకిలీ వార్తల నియంత్రణకు చట్టబద్ధమైన, సంస్థాగత యంత్రాంగం ఉందని తెలిపారు. ప్రింట్ మీడియా కోసం ప్రెస్ కౌన్సిల్ చట్టం ఉందని, దాని కింద జర్నలిస్ట్ ప్రవర్తన నియమావళి ఉల్లంఘించిన వారిపై చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. 2021లో నకిలీ వార్తలు ప్రచురించిన ఐదు వార్తాపత్రికలపై ప్రెస్ కౌన్సిల్ చర్యలు తీసుకుందని తెలిపారు. ఎలక్ట్రానిక్ మీడియా కోసం కేబుల్ టీవీ నెట్వర్క్ నియంత్రణ చట్టం ఉందని పేర్కొన్నారు. ఈ చట్ట నిబంధనలను అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. డిజిటల్ మీడియా ప్రచురించే వార్తలపై మూడంచెల యంత్రాంగం నిఘా ఉంటుందని పేర్కొన్నారు. 2021లో తప్పుడు వార్తలు ప్రచురించిన 14 యూట్యూబ్ చానల్స్, 45 వీడియోలు, 25 సోషల్ మీడియా ఖాతాలు బ్లాక్ చేసినట్లు తెలిపారు.

నౌకాదళం అమ్ములపొదిలో చేరిన వాగిర్ సబ్‌మెరైన్

న్యూఢిల్లీ, డిసెంబర్ 20: కల్వరి విభాగం జలాంతర్గామి వాగిర్ భారత నౌకాదళం అమ్ములపొదిలో చేరింది. మంగళవారం జరిగిన ఒక కార్యక్రమంలో ఈ సబ్‌మెరైన్‌ను నేవీ అధికారులకు అప్పగించారు. కేవలం 24 నెలల వ్యవధిలో మూడవ జలాంతర్గామిని భారత నౌకాదళానికి అందించారు. ఇది ప్రాజెక్ట్-75 లోని ఐదో కల్వరి తరగతి జలంతర్గామి యార్డ్ 11879. ఈ ప్రాజెక్ట్ కింద మొత్తం 6 స్వదేశీ జలంతర్గాములను స్కార్పెన్ డిజైన్ సంస్థ తయారుచేసి ఇవ్వనున్నది.

ఈ సబ్‌మెరైన్‌ను మజాగాన్ డాక్ షిప్ బిల్డర్స్ లిమిటెడ్ ముంబైలో నిర్మిస్తున్నది. ఫ్రాన్స్‌కు చెందిన మెస్సర్స్ నావల్ గ్రూప్ దీనికి సహాయ సహకారాలు అందిస్తున్నది. 6 జలాంతర్గాములను ఉత్పత్తి చేసేందుకు 2005 లో ఈ రెండు కంపెనీల మధ్య ఒప్పందం కుదిరింది. ఈ జలాంతర్గామి రాకతో ఇండియన్ నేవీ బలం పెరగనున్నదని నేవీ అధికారులు తెలిపారు. వాగిర్ 2022 ఫిబ్రవరి నుంచి సముద్ర ట్రయల్స్ ప్రారంభించింది. ఇతర జలాంతర్గాములతో పోలిస్తే అతి తక్కువ సమయంలో ఆయుధాలు, సెన్సార్ల ప్రధాన ట్రయల్స్‌ను పూర్తి చేసుకోవడం విశేషం.

భారత నౌకాదళానికి 25 జలాంతర్గాములను అందించాలని ఇంద్రకుమార్ గుజ్రాల్ నేతృత్వంలోని అప్పటి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీని కోసం ప్రాజెక్ట్ 75 ను రూపొందించారు. ఈ ప్రాజెక్ట్ కింద సబ్‌మెరైన్లను తయారుచేయడానికి 30 ఏండ్ల ప్రణాళిక రూపొందించారు. 2005 లో భారత్-ఫ్రాన్స్ మధ్య 6 స్కార్పెన్-డిజైన్ జలాంతర్గాములను ఉత్పత్తి చేయడానికి 3.75 బిలియన్ డాలర్ల ఒప్పందం కుదిరింది. కల్వరి తరగతికి చెందిన తొలి సబ్‌మెరైన్‌ను 2017లో ఇండియన్ నేవీ అందుకున్నది.

ప్రతి ఇంటా ప్రభుత్వ సంక్షేమ పథకాలు : గద్వాల ఎమ్మెల్యే

జోగులాంబ గద్వాల, డిసెంబర్ 20: తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తరువాత ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో ప్రతి ఇంటా సంక్షేమ పథకాలు అందుతున్నాయని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం నియోజకవర్గంలోని కే.టి దొడ్డి మండలం కుచినేర్లకు చెందిన బీజేపీ సీనియర్ నాయకులు, వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు ఆధ్వర్యంలో పలువురు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాలకు పార్టీలకు అతీతంగా అనేక సంక్షేమ పథకాలను అందజేస్తుందని వెల్లడించారు.

ప్రతి కార్యకర్తను కుటుంబ సభ్యుడిలా ఆదరిస్తామని అన్నారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో హరిజన చిన్న హనుమంతు,పెద్ద హనుమంతు, సురేశ్, కురువ దేవేందర్, భీమయ్య నర్సింహులు, సవారప్ప సవారప్ప , చిన్న నర్సింహులుతో పాటు మరో 30 మంది గులాబీ పార్టీలో చేరారు.

సృజనాత్మకతకు అద్దం పట్టిన స్మార్ట్ కిడ్జ్ ఇన్ స్పైర్-2022

- ప్రారంభించిన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు

ఖమ్మం, డిసెంబర్ 20: (నేటినిజం ప్రతినిధి): అణువు నుండి అంతరిక్షం దాకా అన్ని అంశాలను ప్రదర్శించి నగరంలోని "స్మార్ట్ కిడ్జ్" పాఠశాల చిన్నారులు తమ సృజనాత్మకతను నిరూపించుకున్నారు. ఉత్సాహంగా సాగిన ఇన్ స్పైర్-2022ను జిల్లా పరిషత్ చైర్మన్ ×లింగాల కమల్ రాజు× ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. చిన్నారుల ప్రదర్శనను ఆసక్తిగా తిలకించి వారి నుండి ప్రశ్నలు అడిగి వివరాలు తెలుసుకున్నారు. ముఖ్యంగా రోడ్ సేఫ్టీ ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు పాటించవలసిన జాగ్రత్తలు అదేవిధంగా పర్యావరణాన్ని కాపాడే దిశగా జాగ్రత్తలు అదేవిధంగా బాధ్యతలను గుర్తు చేస్తూ, రవాణా మార్గం, వాయు మార్గం, జలమార్గం,పవర్ ప్లాంట్ ప్రాజెక్టులు,సౌర శక్తి, సోలార్ విద్యుత్ ఉపయోగాలు ఇంధన ఉత్పత్తి దాని ద్వారా జరిగే ప్రయోజనాలు, సేంద్రియ వ్యవసాయంపై అవగాహన దాని ఉపయోగాలు, ప్రస్తుత నడుస్తున్న ఇంటర్నెట్ టెక్నాలజీ యొక్క ఉపయోగాలు తగు జాగ్రత్తలను పాటించడం తీసుకోవలసిన జాగ్రత్తలు విద్యార్థులు చక్కగా వివరించారు. అదేవిధంగా రాజ్యాంగం దాని హక్కులు దాని బాధ్యతలు, పార్లమెంట్ భవనం, ఫ్రూట్స్, వెజిటేబుల్స్, ను ప్రదర్శించారు.

ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు మాట్లాడుతూ చిన్ననాటి నుండే విజ్ఞానం ఆలోచన శైలి, జ్ఞానం పెరగాలంటే ఇలాంటి ఇన్ స్పైర్ లు విద్యార్థులకు చాలా అవసరం అని, దానికి అనుగుణంగా పాఠశాల యాజమాన్యం ఇలాంటి ఇన్ స్పైర్ కార్యక్రమాలను నిర్వహించడం చాలా అభినందనీయమని, ఆయన అన్నారు. ఎంతో జ్ఞానంతో ముందుచూపుతో వారి జ్ఞానంతో చిరుప్రాయంలోనే వారి ఆలోచనను ప్రదర్శన రూపంలో నిలపటం పట్ల విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా వారు చదువులో రాణించి మంచిత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన కోరారు. ఖమ్మంలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ ఏర్పాటు చేసిన సెట్టింగ్ ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింత నిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడం కోసమే తాము ప్రతి సంవత్సరం "ఇన్ స్పైర్" కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని పాఠశాలలో ఏర్పాటు చేస్తున్నామని చదువుతోపాటు వారి ఆలోచన శైలి వారి ఆలోచన విధానం తదితర అంశాలతో కూడిన ప్రదర్శన విద్యార్థులు నిర్వహించారని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల సంఘం జిల్లా అధ్యక్షుడు బి. రామచంద్రరావు కార్పొరేటర్ మోతారపు శ్రావణి సుధాకర్ అదేవిధంగా టూ టౌన్ సిఐ శ్రీధర్, పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కర్ణాటకలో దారుణం.. నాలుగో తరగతి విద్యార్థిని కొట్టిచంపిన ఉపాధ్యాయుడు

బెంగళూరు, డిసెంబర్ 20: కర్ణాటకలో దారుణం జరిగింది. నాలుగో తరగతి చదువుతున్న పదేండ్ల విద్యార్థిని ఓ ఉపాధ్యాయుడు దారుణంగా కొట్టాడు. అంతేగాక స్కూల్ భవనం మొదటి అంతస్తు నుంచి కిందకు తోసేశాడు. ఈ ఘటనలో విద్యార్థి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. విద్యార్థిపై దాడి చేస్తున్నప్పుడు అడ్డు వచ్చిన అతడి తల్లిని కూడా ఉపాధ్యాయుడు దాడిచేశాడు.

వివరాల్లోకి వెళ్తే.. కర్ణాటక రాష్ట్రం గడక్ జిల్లాలోని హగ్లీ గ్రామంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో ముత్తప్ప హడగలి అనే వ్యక్తి కాంట్రాక్టు ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు. సోమవారం భరత్ అనే నాలుగు తరగతి విద్యార్థిని ముత్తప్ప తీవ్రంగా కొట్టాడు. అదే పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న భరత్ తల్లి గీతా బార్కర్ అడ్డురాగా ఆమెపై కూడా ముత్తప్ప దాడికి పాల్పడ్డాడు.

అడ్డుచెప్పబోయిన మరో ఉపాధ్యాయుడు నంగన్‌గౌడ పాటిల్ మీద కూడా ముత్తప్ప దాడి చేశాడు. ఈ క్రమంలోనే ముత్తప్ప భరత్‌ను తీవ్రంగా కొట్టి మొదటి అంతస్తు నుంచి కిందకు తోశాడు. దాంతో భరత్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. భరత్ తల్లి గీతా బార్కర్, మరో ఉపాధ్యాయుడు నంగనగౌడకు తీవ్ర గాయాలయ్యాయి.

బాలుడి హత్యకు సంబంధించిన సమాచారం అందగానే తాము ఘటనా ప్రాంతానికి చేరుకుని నిందితుడిని అదుపులోకి తీసుకున్నామని గడక్ జిల్లా ఎస్పీ శివప్రకాశ్ దేవరాజు చెప్పారు. బాలుడి మృతదేహాన్ని పోస్టుమార్టానికి పంపించామన్నారు. గాయపడిన గీతా బార్కర్, నంగన గౌడలను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించినట్లు చెప్పారు. హత్యకు గల కారణాలు తెలియాల్సి ఉందన్నారు.

థాయ్‌లాండ్ యుద్ధ నౌక ప్రమాదం.. నలుగురు నావికుల మృతదేహాలు వెలికితీత

న్యూఢిల్లీ, డిసెంబర్ 20: థాయ్‌లాండ్ నావికా దళానికి చెందిన యుద్ధ నౌక రెండు రోజుల క్రితం గల్ఫ్ సముద్రంలో మునిగిపోయిన విషయం తెలిసింది. దక్షిణ చైనా సముద్రంలోని గల్ఫ్ ఆఫ్ థాయ్‌లాండ్ సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. దాంతో థాయ్‌లాండ్ నౌకాదళం, సైన్యం నాలుగు యుద్ధ నౌకలు, హెలికాప్టర్లతో 50 చదరపు కిలోమీటర్ల దూరంలో గాలింపు చర్యలు చేపట్టాయి. రెండో రోజు ఉదయం ఒక నావికుడిని రక్షించామని, అతని ఆరోగ్యం బాగానే ఉందని థాయ్ నౌకాదళం అధికారి ఒకరు తెలిపారు. రెండో రోజుల తర్వాత నలుగురు నావికుల మృతదేహాలు లభించాయి. గల్లంతైన మిగతావాళ్లను వెతికేందుకు రెస్క్యూ బృందాలు ఇంకా గాలింపును కొనసాగిస్తున్నాయి. ఇప్పటివరకూ రెస్క్యూ టీమ్ 76 మందిని రక్షించింది.

'లైఫ్ జాకెట్లు, లైఫ్ బెల్టులు రెండు రోజులు మాత్రమే గల్లంతు అయినవాళ్ల ప్రాణాలు కాపాడగలవు. అందుకని మంగళవారం గాలింపు అనేది చాలా కీలకం. అందుకని గల్లంతైన నావికులలో ఎక్కువ మందిని కాపాడేందుకు ప్రయత్నిస్తాం' అని వైస్ అడ్మిరల్ పిచాయ్ లొర్చుసకుల్ తెలిపారు.

105 మంది సిబ్బంది ఉన్నహెచ్‌టిఎమ్ఎస్ సుఖోథాయ్ అనే యుద్ధ నౌక గల్ఫ్ ఆఫ్ థాయ్‌లాండ్ వద్ద ఆదివారం రాత్రి మునిగిపోయింది. విద్యుత్ సరఫరా నిలిచిపోవడమే ప్రమాదానికి కారణమని తెలిసింది. దాంతో ప్రాణాలు కాపాడుకునేందుకు కొందరు నావికులు నౌక నుంచి నీళ్లలోకి దూకేశారు. ఈ ప్రమాదంలో 29 మంది నావికులు గల్లంతయ్యారు.

క్రమశిక్షణ ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

- టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి

హైదరాబాద్ డిసెంబర్ 20 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: సోషల్ మీడియా లో కాంగ్రెస్ నాయకులకు వ్యతిరేకంగా ప్రచారం చేస్తే చర్యలు తప్పవని సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి హెచ్చరించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ క్రమశిక్షణ ఉల్లంఘిస్తే చర్యలు తప్పవన్న విషయాన్ని మొన్న జరిగిన టీపీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి స్పష్టంగా ప్రకటించారన్నారు. టీపీసీసీ చీఫ్ ఆదేశాలను, నాయకులు, క్యాడర్ తు.చ. తప్పకుండా పాటించాలన్నారు. సామాజిక మాధ్యమాలలో పార్టీకి, నాయకులకు వ్యతిరేకంగా ఎవరు పోస్టులు పెట్టినా చట్టపరమైన, పార్టీ పరమైన చర్యలు ఉంటాయని మల్లు రవి మరో సారి హెచ్చరించారు.

సీఎం సలహాదారుడు సజ్జల,అప్పిరెడ్డి లను కలిసిన కర్రి వేణుమాధవ్ బృందం

తాడేపల్లి డిసెంబర్ 20 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి , వైసిపి కేంద్ర కార్యాలయ కార్యదర్శి ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి గార్లను మంగళవారం ఆంధ్రప్రదేశ్ స్వర్ణకార సంఘం అధ్యక్షుడు కర్రి వేణుమాధవ్, ఉపాధ్యక్షుడు పట్నాల సత్యనారాయణ, అధికార ప్రతినిధి పి సాయి కిరణ్ కలిశారు. ఈ సందర్భంగా కర్రి వేణుమాధవ్ మాట్లాడుతూ విజయవాడ పట్టణంలోని స్వర్ణకారులకు 350 మందికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముద్ర కిషోర్ యోజన లోన్లు జనవరి మొదటి వారంలో మంజూరు కి ఇండియన్ బ్యాంకు ఆమోదం తెలిపి ఉన్నారని ఈ కార్యక్రమంలో భాగస్వామి అవ్వడానికి ప్రభుత్వం తరపున ప్రతినిధిని పంపవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పలు విషయాలపై సజ్జల రామకృష్ణారెడ్డి గారితో వేణుమాధవ్ మాట్లాడడం జరిగింది.

కరోనా భయంతో.. మూడు సంవత్సరాలుగా ఇంటి బయటికి రాని తల్లీకూతురు

న్యూఢిల్లీ, డిసెంబర్ 20:కరోనా సోకుతుందనే భయంతో గత మూడు సంవత్సరాలుగా ఇల్లు దాటి బయటికి రాలేదు తల్లి కూతురు. దేశంలో కరోనా వ్యాప్తి మొదలైనప్పటి నుంచి వారిద్దరూ ఇంటికే పరిమితమయ్యారు. తల్లి పేరు మణి, కుమార్తె పేరు దుర్గాభవాని. ఇల్లు దాటి బయటికి వస్తే కరోనా కాటేస్తుందని వారు హడలిపోతున్నారు. కరోనా తీవ్ర తగ్గినా, వారిలో భయం మాత్రం పోలేదు. ఎవరన్నా వస్తే, దుప్పటికప్పుకుని కిటికీలోంచి మాట్లాడేవారు. ఇన్నాళ్లు మణి భర్త వారికి అన్నపానీయాలు అందిస్తున్నారు. అయితే వారం రోజుల నుంచి తనను కూడా వారిద్దరూ గదిలోకి రానివ్వడంలేదని ఆయన ఇతరులకు చెప్పడంతో విషయం వెలుగులోకి వచ్చింది. మణి ఆరోగ్యం క్షీణిస్తోందని తెలిసింది. దాంతో ఆ తల్లి, కూతురిని కాపాడేందుకు వైద్య ఆరోగ్య సిబ్బంది రంగంలోకి దిగారు.

వారికి ఎంత నచ్చచెప్పేందుకు ప్రయత్నించినా, బయటకి వచ్చేందుకు ససేమిరా అంటున్నారు. తల్లి మణి దుప్పటి సగం తొలగించి మాట్లాడుతుండగా, కుమార్తె దుర్గాభవాని మాత్రం దుప్పటిలోంచి తల కూడా బయట పెట్టడంలేదు. ఎట్టకేలకు మీడియా కూడా ఆ ఇంట్లోకి ప్రవేశించడంతో కుమార్తె మణి దుప్పటి తొలగించి మాట్లాడింది. తమకు చేతబడి చేశారని వారు అంటుడంతో, వారి మానసిక పరిస్థితి బాగా దెబ్బతిన్నదని భావిస్తున్నారు. ఆసుపత్రిలో చేరితే చికిత్స చేస్తామని వైద్య ఆరోగ్య సిబ్బంది చెబుతున్నా వారు మొండికేస్తున్నారు. తీవ్ర ప్రయత్నాల అనంతరం అధికారులు, పోలీసులు వారిని కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స ప్రారంభించారు. ఇప్పుడీ వార్త వైరల్ గా మారడంతో తల్లీ కూతురుని చూసేందుకు చుట్టుపక్కల జనం తరలివస్తున్నారు.

శునకం వ్యాఖ్యలపై దద్దరిల్లిన రాజ్యసభ

-ఖర్గే క్షమాపణ చెప్పాలంటూ బీజేపీ నేతలు ఆందోళన

న్యూఢిల్లీ డిసెంబర్ 20 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: దేశం కోసం భారతీయ జనతా పార్టీ కనీసం ఒక్క శునకాన్ని కూడా కోల్పోలేదంటూ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే చేసిన వ్యాఖ్యలపై పెద్దల సభ మంగళవారంనాడు దద్దరిల్లింది. ఖర్గే క్షమాపణ చెప్పాలంటూ బీజేపీ నేతలు ఆందోళనకు దిగారు. కాంగ్రెస్ అందుకు నిరాకరించడంతో సభలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. మల్లికార్జున ఖర్గే సోమవారంనాడు రాజస్థాన్‌లోని ఆల్వార్‌లో జరిగిన భారత్ జోడో యాత్రలో భాగంగా జరిగిన ర్యాలీలో బీజేపీ సర్కార్‌పై విరుచుకుపడ్డారు. "సింహంలా మాట్లాడుతూ చిట్టెలుక లాగ ప్రవర్తిస్తారు. సరిహద్దుల వెంబడి దురాక్రమణలకు దిగుతున్న చైనాపై ఎలాంటి చర్యలూ తీసుకోదు. పార్లమెంటులో చర్చ జరపకుండా పలాయనం చిత్తగిస్తుంది" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశం కోసం కాంగ్రెస్ నిలబడిందని, స్వాతంత్ర్య సముపార్జనకు పాటుపడిందన్నారు. ఎందరో కాంగ్రెస్ నాయకులు ప్రాణత్యాగాలు చేశారని చెప్పారు. "బీజేపీ దేశం కోసం కనీసం ఒక్క శునకాన్ని కూడా కోల్పోలేదు. అయినా సరే తామే దేశభక్తులమని చెబుతుంటారు. మేము (కాంగ్రెస్) ఏదైనా అంటే దేశద్రోహులుగా ముద్ర వేస్తారు" అని విమర్శలు గుప్పించారు.

అమెజాన్‌లో రూ . 1.2 లక్షల విలువైన మ్యాక్‌బుక్ ప్రోకు ఆర్డర్ ఇస్తే డాగ్ ఫుడ్ పంపారు!

లండన్, డిసెంబర్ 20:బ్రిటన్‌కు చెందిన ఓ వ్యక్తి అమెజాన్ నుంచి మ్యాక్‌బుక్ ప్రోకు ఆర్డర్ ఇవ్వగా ఖరీదైన ల్యాప్‌టాప్‌కు బదులు ఐదు పౌండ్ల విలువ చేసే డాగ్ ఫుడ్ రావడంతో అతడు కంగుతిన్నాడు. యాపిల్ ప్రొడక్ట్స్‌కు బదులు కస్టమర్లకు తప్పుడు ఆర్డర్లు రావడం ఇదే తొలిసారి కాదు. భారత్‌కు చెందిన ఓ వ్యక్తి ఐఫోన్‌కు ఆర్డరిస్తే ఫ్లిప్‌కార్ట్‌లో అతడికి డిటర్జెంట్ బార్ వచ్చింది. కస్టమర్ ఫిర్యాదుతో కంపెనీ అతడు చెల్లించిన మొత్తం రిఫండ్ చేసింది. ఇక బ్రిటన్‌కు చెందిన అలన్ వుడ్ తన కూతురు కోసం నవంబర్ 29న అమెజాన్‌లో రూ. 1,20,000 విలువైన మ్యాక్‌బుక్ ప్రోను ఆర్డర్ చేశాడు. ఆపై ఆయనకు ఐదు పౌండ్ల విలువైన 24 ప్యాకెట్లతో కూడిన డాగ్ ఫుడ్ రావడంతో షాక్‌కు గురయ్యాడు. మ్యాక్‌బుక్ ప్రోకు బదులు తాను ప్యాక్ తెరవగానే డాగ్ ఫుడ్ కనిపించగానే నా ముఖం ఎలా మారిందో మీరు ఊహించగలరని వుడ్ చెప్పుకొచ్చారు. ఈ విషయం తాను ఈకామర్స్ కంపెనీ దృష్టికి తీసుకురాగానే అమెజాన్ సపోర్ట్ టీం తనకు ఎలాంటి సహకారం అందించలేదని వెల్లడించారు. డాగ్‌ఫుడ్‌ను తాను వేర్‌హౌస్‌కు తిప్పిపంపినా తనకు ల్యాప్‌టాప్ రాలేదని వుడ్ చెప్పుకొచ్చారు.

అమెజాన్‌కు పలుసార్లు ఫోన్ చేసినా ఫలితం లేదని వాపోయారు. తాను అమెజాన్‌కు కాల్ చేస్తూ ఏకంగా 15 గంటల సమయం వెచ్చించానని చెప్పారు. మేనేజర్లకు ఇతర డిపార్ట్‌మెంట్లకు విషయాన్ని చేరవేసినా తనకు ఎలాంటి ఊరట లభించలేదని అన్నారు. తన సమస్యను వారికి వివరించినా తన గోడు వినేందుకు కూడా వారు అంగీకరించలేదని అన్నారు. తాను రెండు దశాబ్దాలుగా అమెజాన్ కస్టమర్‌నని, వారితో అంతకుముందు తనకు ఎలాంటి సమస్య ఎదురుకాలేదని వుడ్ చెప్పారు. మరోసారి అమెజాన్‌తో ఎలాంటి డీల్ పెట్టుకోనని తేల్చిచెప్పారు. కాగా వుడ్ సమస్య తమ దృష్టికి వచ్చిందని ఆయనకు పూర్తి మొత్తం రిఫండ్ చేస్తామని అమెజాన్ ప్రతినిధి తెలిపారు.

శివరాత్రి పండుగ లోగా... ఆధ్యాత్మికత ఉట్టి పడేలా వేములవాడ పట్టణం ను సుందరంగా తీర్చిదిద్దాలి

– మంత్రి కే తారక రామారావు

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 20 (నేటినిజం ప్రతినిధి): వచ్చే శివరాత్రి లోగా వేములవాడ పట్టణంలో ప్రగతిలో ఉన్న అభివృద్ధి పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసి ఆధ్యాత్మికత, సుందరీకరణ ఉట్టిపడేలా పూర్తిచేసి వేములవాడ ముఖచిత్రం మారేలా చూడాలని రాష్ట్ర మంత్రి కే తారక రామారావు మున్సిపల్ అధికారులను ఆదేశించారు.

మంగళవారం వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని అభివృద్ధి పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ మున్సిపల్, మిషన్ భగీరథ ఇంజనీర్లు, ప్రజారోగ్య విభాగం ఇంజనీర్లు, వి టి డి ఏ అధికారులతో మంత్రి కే తారక రామారావు, స్థానిక శాసన సభ్యులు చెన్నమనేని రమేష్ బాబు తో కలిసి వేములవాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు.

వేములవాడ పట్టణంలో ములావాగు బండ్ సుందరీకరణ, లైటింగ్ పనులు, వాల్ ఆర్ట్ పనుల మిషన్ మోడ్ లో పూర్తి చేయాలన్నారు.

ప్రగతిలో ఉన్న జంక్షన్ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.

వేములవాడ పట్టణం కు వచ్చే అప్రోచ్ రోడ్లతో పాటు ప్రధాన రోడ్లు హరిత శోభలను సంతరించుకోవాలని జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. పురోగతిలో ఉన్న అన్ని పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలన్నారు. వేములవాడ

పట్టణంలో ఉన్న ప్రధాన రోడ్ల ప్యాచ్ వర్క్ పనులను, మురుగునీటి కాలువల మరమ్మత్తుల పనులను పూర్తి చేయాలని ఆర్ అండ్ బి ఇంజనీర్ల కు మంత్రి సూచించారు.

శివరాత్రి పర్వదినంను వైభవోపేతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. పట్టణంలో ఇంకేమైనా అభివృద్ధి ప్రణాళికలుంటే వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి కే తారకరామారావు మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.

సమావేశంలో జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి, మున్సిపల్ అధికారులు, ఇంజనీర్ లు పాల్గొన్నారు.

సంక్రాంతికి 6,400 స్పెషల్ సర్వీసులు.. ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు వెల్లడి

అమరావతి డిసెంబర్ 20:ఆర్టీసీ సంక్రాంతి స్పెషల్స్ ప్రకటించింది. దసరా స్పెషల్ సర్వీసుల్లో మాదిరిగానే సంక్రాంతి స్పెషల్స్ సైతం సాధారణ చార్జీలకే నడపనున్నారు.

సంక్రాంతి రద్దీని దృష్టిలో ఉంచుకొని 6,400 ప్రత్యేక సర్వీసులు నడుపుతున్నట్లు ఆర్టీసీ ఎండీ సీహెచ్ ద్వారకా తిరుమలరావు చెప్పారు. సంక్రాంతికి ముందు జనవరి 6 నుంచి 14 వరకు 3,120 సర్వీసులు, తర్వాత జనవరి 15 నుంచి 18 వరకు 3,220 ప్రత్యేక సర్వీసులు నడుపుతామని చెప్పారు.

అవసరమైతే అదనపు బస్సులు నడిపేందుకు కూడా సిద్ధంగా ఉన్నట్లు ద్వారకా తిరుమలరావు తెలిపారు. ఆర్టీసీ హౌస్‌లో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎండీ తిరుమలరావు మాట్లాడుతూ, ప్రత్యేక సర్వీసుల్లో హైదరాబాద్, తెలంగాణలోని ఇతర జిల్లాల నుంచి 3,600, బెంగుళూరు నుంచి 430, చెన్నై నుంచి 150 ప్రత్యేక బస్సులను ఏపీలోని వివిధ ప్రాంతా లకు నడుపుతామన్నారు.

రాష్ట్రంలోని ఇతర జిల్లాల నుంచి విజయవాడకు 800, విశాఖపట్టణానికి 450, రాజమండ్రికి 200, ఇతర ప్రాంతాలకు 770 ప్రత్యేక సర్వీసులు నడుపుతున్నట్లు చెప్పారు.

గత దసరా రద్దీలో సాధారణ చార్జీలకే ప్రత్యేక సర్వీసులు నడపడం వలన ఇతర రాష్ట్రాలతో సర్వీసులు(ఎస్‌టీయూ), ప్రైవేటు సర్వీసుల కంటే ఆర్టీసీ వైపే ప్రయాణికులు మొగ్గు చూపినట్లు ఆయన చెప్పారు. ఓఆర్(ఆక్యుపెన్సీ) శాతం కూడా పెరిగి ఆర్టీసీకి మంచి ఆదాయం సమకూరిందన్నారు.

దూరప్రాంత ప్రయాణికులు రానుపోను టిక్కెట్లు ముందుగా రిజర్వేషన్ చేయించుకున్నచో ఏసీ, నాన్ ఏసీ సర్వీసుల్లో ప్రయాణ చార్జీలో 10శాతం(ఇరువైపులా) రాయితీ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు.. సాధారణ చార్జీలే కావడంతో ఆన్‌లైన్ ద్వారా ప్రయాణికులు ముందస్తు రిజర్వేషన్ చేసు కోవాలని ద్వారకా తిరుమలరావు ప్రయాణికులకు సూచించారు

ట్రస్మా నూతన కార్యవర్గం

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 20 (నేటినిజం ప్రతినిధి): చందుర్తి మండల ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల నూతన కార్యవర్గం మంగళవారం ట్రస్మా మండల అధ్యక్షులు రాచర్ల రాజు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని వాణి విద్యాలయం పాఠశాలలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. చందుర్తి మండల ట్రస్మా నూతన అధ్యక్షులుగా ఏనుగుల కృష్ణ, ఉపాధ్యక్షులుగా రాజూరి సద్గుణ చారి, కోశాధికారిగా కొడగంటి గంగాధర్ లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....తమపై నమ్మకంతో తమను ఎన్నుకున్న సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. మండలంలోని ప్రైవేటు పాఠశాల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని అన్నారు. కార్పొరేటు పాఠశాలలకు ధీటుగా మండలంలోని పాఠశాలలు విద్యను అందిస్తున్నాయని, విద్యార్థినీ విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం ప్రతినిత్యం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు పాల్గొన్నారు.

కొనసాగుతున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బొజ్జ భారతి ప్రచారం

–కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బొజ్జ భారతిని గెలిపించాలంటూ సాగరం వెంకటస్వామి ప్రచారం

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 20 (నేటినిజం ప్రతినిధి): సెస్ ఎన్నికల్లో బ.ా.గ.ం.గా వేములవాడపట్టణంలోనిభగవంత నగర్ పోలీస్ స్టేషన్ ఏరియా లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి బొజ్జ భారతి ఓటు వేయాలని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటస్వామి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భారతక్క గుర్తు టార్చ్ లైట్ పై ఓటు వేసి మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ధన బలంతో టిఆర్ఎస్ పార్టీ బిజెపి పార్టీ ప్రజలను ఓటు హక్కుదారులను కొనాలని ప్రయత్నం చేస్తుందని దానిని దింపి కొట్టి తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన బొజ్జ భారతి గారిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని టిఆర్ఎస్ పార్టీ విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై పెనుబారం మోపిందని బిజెపి పార్టీ గ్యాస్ సిలిండర్ పెట్రోల్ అత్యధిక పెంచిందని రెండు పార్టీలకు బుద్ధి చెప్పి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో కూరగాయల కొమరయ్య ముడిగే చంద్రశేఖర్ పాత సత్యలక్ష్మి చిలక రమేష్ నాగుల రాము గౌడ్, మెండే రాజు గడ్డం రేణుక తూము మధు నాగుల మహేష్ గౌడ్ నాగుల విష్ణు ఖమ్మం గణేష్ కూర దేవయ్య తదితరులు పాల్గొన్నారు

ముఖ్యమంత్రి కేసీఆర్‌తో పంజాబ్ సీఎం భగవంత్ మాన్ భేటి

దేశంలోని ప్రస్తుత రాజకీయాలతో పాటు పలు అంశాలపై చర్చ?

హైదరాబాద్ డిసెంబర్ 20 (ఎక్స్ ప్రెస్ న్యూస్):: ప్రగతి భవన్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్‌తో పంజాబ్ సీఎం భగవంత్ మాన్ మంగళవారం సాయంత్రం సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో దేశంలోని ప్రస్తుత రాజకీయాలతో పాటు పలు అంశాలపై చర్చిస్తున్నట్లు సమాచారం. అలాగే సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేసిన నేపథ్యంలో భగవంత్‌సింగ్ మాన్‌తో జాతీయ రాజకీయాలపై చర్చిస్తున్నట్లు తెలిసింది.

మంగళవారం హైదరాబాద్‌లోని తాజ్ కృష్ణా హోటల్‌లో నిర్వహించనున్న పెట్టుబడుల సమావేశంలో పాల్గొనేందుకు భగవంత్‌సింగ్ మాన్ వచ్చారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం ఆయన ప్రగతిభవన్‌లో సీఎం కేసీఆర్‌తో భేటీ అయ్యారు. పంజాబ్‌లో కాంగ్రెస్‌ను మట్టి కరిపించి అధికారాన్ని కైవసం చేసుకున్న ఆప్.. ఇటీవల జరిగిన ఢిల్లీ మునిసిపల్ ఎన్నికల్లో బీజేపీపై విజయం సాధించిన సంగతి తెలిసిందే.

ఈ క్రమంలో ఆప్ నేత, పంజాబ్ సీఎం మాన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు, సీఎం కేసీఆర్‌ల భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. భారత రాష్ట్ర సమితి పార్టీ కేంద్ర కార్యాల యాన్ని కేసీఆర్ ఢిల్లీలో ఇటీవలే ప్రారంభించిన సంగతి తెలిసిందే. నాటి నుంచి పలు రాష్ట్రాలకు చెందిన ఆయా పార్టీల నాయకులు, రైతు సంఘాల నేతలు కేసీఆర్‌తో సమావేశమవుతున్నారు.

కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం తీసుకుంటున్న రైతు వ్యతిరేక నిర్ణయాలు, ఇతర అంశాలపై చర్చిస్తున్నారు. బీజేపీపై పోరాటం విషయంలో కేసీఆర్‌కు పలువురు నేతలు మద్దతు తెలుపుతున్నారు.

పలు కార్యక్రమాల నిమిత్తం ఇవాళ మధ్యాహ్నం సీఎం భగవంత్ మాన్ హైదరాబాద్ నగరానికి వచ్చిన విషయం విదితమే.

24న పంజాబ్ స్పీకర్ రాక

పంజాబ్ శాసనసభ స్పీకర్ సర్దార్ కుల్తార్‌సింగ్ సంధ్వాన్ ఈ నెల 24న తెలంగాణకు రానున్నారు. ఆయనతోపాటు డిప్యూటీ స్పీకర్ జైకిషన్ సింగ్ రౌరీ, రాజ్యసభ సభ్యుడు విక్రమ్‌జీత్ సింగ్ సాహ్నీ, ఎమ్మెల్యే కుల్వంత్ సింగ్ పండోరి, మరో ఇద్దరు కూడా హైదరాబాద్‌కు రానున్నారు.

IN THE COURT OF THE XII ADDITIONAL CHIEF JUDGE: CITY COURT, AT: SECUNDERABAD

OS. No. 91 OF 2016

Between:

M/S.Vodafone Mobile Serices Limited

.... Plaintiff

And

M/s Mobishastra Technologies Pvt.Lts & another

.... Defendants

To,

1.M/s.Mobishastra Technologies Pvt.Ltd. Having its regd.Office at Plot No.1Pocket B-5 Secto-4,Rohini, New Delhi-110085.

And on office at Plot NO.191,2nd Floor, Tagore towers,kavuri Hills, Phase-II, Guttalabegupet, Madhapur,Hyderabad-Telangana Represented By Its directors Mr. Mobitsahot & Mr.Punaravasu Jain

2. M/S.iunimedia convergence Pvt.Limited Having its registered office at Pot No.191,2nd Floor,Tagore towers, kavuri Hills, Phase-II, Guttalabegupet, Madhapur,Hyderabad-Telangana Represented By Its directors Mr. Mobitsahot & Mr.Punaravasu Jain

Whereas the plaintiff has filed above suit vide OS.No.91 OF 2016 Suit for Admitted Outstanding Amount **Rs.21,57,584/-** U/O 37, Rule 1 & 2 R/W SEC.26 of CPC is posted to **06-01-2023** for your appearance. You are hereby summoned to appear in person or through your pleader with your defence, if any, at 10.30 a.m. on the above said date before this Hon'ble Court, failing which the suit will be heard and determined ex-parte.

(By order of the Hon'ble Court)

SRI.SRINIVASA RAO PACHWA,
Advocate
#103, Venkatarama Towers,
Basheerbagh,
Hyderabad-29
Ph.No.98480 44177
Counsel for Plaintiff

ఇంటర్నేషనల్ స్టడీ టూర్ 2022 - భవిష్యత్ కోసం స్కూల్ ఆఫ్ ఎంటర్‌ప్రిన్యూర్‌షిప్ అండ్ ఫ్యామిలీ బిజినెస్ మేనేజ్‌మెంట్, ఎన్‌మిమ్స్ విద్యార్థులు సిద్ధం

హైదరాబాద్, డిసెంబర్ 20: ఎన్‌మిమ్ (ఔఓఎఓ) యొక్క ప్రవీణ్ దలాల్ స్కూల్ ఆఫ్ ఎంటర్‌ప్రిన్యూర్‌షిప్ అండ్ ఫ్యామిలీ బిజినెస్ మేనేజ్‌మెంట్ (పీడీఎస్ఈ అండ్ ఎఫ్‌బీ) విద్యార్థులు బెల్జియం, ఆస్ట్రియా, జర్మనీ మరియు స్విట్జర్లాండ్‌లను తమ అంతర్జాతీయ స్టడీ ట్రిప్‌లో భాగంగా సందర్శించారు. అంతర్జాతీయంగా పరి?స్థితులను ఆకలింపు చేసుకోవడంలో విద్యార్థులకు సహాయపడేందుకు ఈ స్టడీ ట్రిప్ చేశారు.

ప్రవీణ్ దలాల్ స్కూల్ ఆఫ్ ఎంటర్‌ప్రిన్యూర్‌షిప్ అండ్ ఫ్యామిలీ బిజినెస్ మేనేజ్‌మెంట్ నేతృత్వంలో విద్యార్థులు పలు విజయవంతమైన కంపెనీల టాప్ మేనేజ్‌మెంట్, ఫౌండర్లు, సీఈఓ లను కలిసే అవకాశం కలిగింది.

ప్రొఫెసర్ సీమా మహాజన్ మాట్లాడుతూ " ఈ సంవత్సరపు ఇండస్ట్రియల్ విజిట్ ముఖ్య లక్ష్యం విద్యార్థులకు గ్లోబల్ బ్రాండ్ పొజిషనింగ్ పట్ల అవగాహన కల్పించడంతో పాటుగా ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న డిజైన్, ఆవిష్కరణలను తెలపడం, విదేశీ మార్కెట్‌లలో ఎదురవుతున్న సవాళ్లు , వాటి పరిష్కారాల పట్ల అవగాహన కల్పించడం'' అని అన్నారు.

"కుటుంబ వ్యాపారాలు కలిగిన వారి ఆలోచనా ధోరణులలో సానుకూల మార్పును మేము చూస్తున్నాము. ఈ తరహా అంతర్జాతీయ ఎక్స్‌పోజర్‌తో జెన్ జెడ్ అవసరమైన సాంకేతిక నైపుణ్యాలను తెలుసుకోగలరు" అని అన్నారు.

ఈ అంతర్జాతీయ ట్రిప్ నుంచి విద్యార్థులు ఎక్కువగా తెలుసుకునేలా 12 రోజుల షెడ్యూల్‌లో 14 సంస్థలను నాలుగు దేశాలలో కలిసే అవకాశం అందించారు. ఈ సందర్శనలో ఐఎంఈసీ, ష్నిడర్, బీఎండబ్ల్యు, మెర్సిడెస్ ?బెంజ్, ఎర్డింగర్ వంటి సంస్థలకు విద్యార్థులు వెళ్లారు.

క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం, ఆరోగ్యం డాక్టర్ గోలి మోహన్

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 20 (నేటినిజం ప్రతినిధి): క్రీడల ద్వారా మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యం గా ఉంటామని ఆద్య గోలి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ గోలి మోహన్ అన్నారు. ఆదివారంవేములవాడ నియోజకవర్గ ఎదురుగట్ల గ్రామంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్లో టాస్ ఏసి క్రీడను ప్రారంభించారు. ముందుగా గ్రామ ప్రజలు, గ్రామ యువకులు, క్రీడాకారులు డాక్టర్ గోలి మోహన్ స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేములవాడ నియోజకవర్గం లోఉన్నటువంటి క్రీడాకారులకు ఎల్లవేళలా సహాయాన్ని అందిస్తానని మాట ఇచ్చారు క్రీడల ద్వారా మనం ఎంతో నైపుణ్యాన్ని మేధాశక్తిని దృఢత్వాన్ని పొందొచ్చని సూచించారు యువకులం దరూ చైతన్యవంతులుగా ఉండి మంచి మార్గాన్ని ఎన్నుకోవాలని చదువు ఉద్యోగం ఉపాధి హార్దిక ఎదుగుదల ఉన్నప్పుడు మాత్రమే మనలాంటి మధ్యతరగతి వాళ్లకు గుర్తింపు ఉంటుందని సూచించారు మనము ఎదగాలి అంటే ఆర్థికంగా బలపడాలి అప్పుడే అన్ని వర్గాల ప్రజలు సమగ్ర అభివృద్ధి వైపు నడుస్తారని దానికోసం నేను ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటూ మిమ్మల్ని అందరిని ఆదుకుం టానని మాట ఇచ్చారు ప్రజలందరూ ఐక్యంగా ఉండి అన్ని విషయాలలో మనం ముందుకు నడవాలని సూచి ంచారు రాబోయే రోజుల్లో ఈ వేము లవాడ నియోజకవర్గం కావలని నటు వంటి అభివృద్ధిని చేయడానికి నాకు మీరందరూ తోడ్పాటు అందిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ సంఘ నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

కొత్త ఏడాదిలోనూ కొలువుల కోత : 10,000 మందిపై వేటుకు గూగుల్ సన్నద్ధం

న్యూఢిల్లీ, డిసెంబర్ 20: 2022లో టెక్ కంపెనీలు లేఆఫ్స్‌తో టెకీలను వణికిస్తే 2023 కూడా కొలువుల కోత నిరాటంకంగా కొనసాగనుందనే సంకేతాలు వెల్లడవుతున్నాయి. ట్విట్టర్ నుంచి మెటా అమెజాన్ వరకూ పలు టెక్ దిగ్గజాలు ఇప్పటికే వేలాది మంది ఉద్యోగులను తొలగించగా స్టార్టప్స్ సైతం కొలువుల కోతకు దిగాయి. ఇక సెర్చింజన్ దిగ్గజం గూగుల్ వచ్చే ఏడాదిలో ఏకంగా 10,000 మంది ఉద్యోగులను తొలగించనుందనే రిపోర్ట్స్ టెక్ ప్రపంచంలో కలకలం రేపుతున్నాయి.

గూగుల్ లేఆఫ్స్‌ను ఇప్పటివరకూ నిర్ధారించకున్నా గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ ఇటీవల ఉద్యోగుల భేటీలో చేసిన వ్యాఖ్యలు లేఆఫ్స్ సంకేతాలను వెల్లడిస్తున్నాయి. ప్రస్తుతం ఉద్యోగుల సామర్థ్యాన్ని సమీక్షిస్తున్న సెర్చింజన్ దిగ్గజం పేలవమైన ప్రదర్శన కనబరిచిన వారిని సంస్థను వీడివెళ్లాలని కోరవచ్చని లేటెస్ట్ రిపోర్ట్స్ పేర్కొన్నాయి. రాబోయే రోజుల్లో ఏం జరుగుతుందోనని గూగుల్ ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు.

నూతన ర్యాంకింగ్, పెర్ఫామెన్స్ ఇంప్రూవ్‌మెంట్ టూల్ ద్వారా వేలాది మంది సామర్థ్యం కనబరచని ఉద్యోగులను మేనేజర్లు గుర్తిస్తున్నారని కూడా ఇప్పటికే వార్తలు వచ్చాయి. 2023 ప్రథమార్థంలో ఈ ప్రక్రియను గూగుల్ పూర్తిచేసి సామర్థ్యం సరిగాలేని 10,000 మంది ఉద్యోగులను సాగనంపుతుందని రిపోర్ట్స్ బాంబు పేల్చాయి. భారత్ సహా ప్రపంచవ్యాప్తంగా లేఆఫ్స్ ఉంటాయని ఈ నివేదికలు వెల్లడించాయి. ఈ ఏడాది చివరినాటికి సామర్థ్యం మెరుగుపరుచుకోవాలని గూగుల్ సీఈఓ ఉద్యోగులను హెచ్చరించడం కూడా ఇదే సంకేతాలను పంపుతోంది. సామర్థ్యం కనబరచని ఉద్యోగులు లేఆఫ్స్‌కు సిద్ధంగా ఉండాలని గూగుల్‌లో మేనేజర్లు సిబ్బందికి సంకేతాలను పంపుతున్నారు.

75 కోట్లతో వేములవాడ నియోజకవర్గ, పట్టణ అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన మంత్రి కే.టీ.ఆర్

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 20 (నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని మంగళవారం సినారె కళా మండపంలో రు. 52 కోట్లతో పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి శాఖల రోడ్ల పునరుద్ధరణకు, రు. 13 కోట్లతో పట్టణంలోని రహదారుల అభివృద్ధికి , 5 కోట్లతో కొత్త సినారె కళా భవన్ నిర్మాణానికి, రు. 5 కోట్లతో స్టేడియం పనుల నిర్మాణానికి కేటీఆర్ భూమి పూజ చేశారు , ఈ కార్యక్రమంలోశాసనసభ్యులు చెన్నమనేనిరమేష్ . జెడ్.పి చైర్మన్ న్యాలకొండ అరుణ , మున్సిపల్ చైర్మన్ రామతీర్థం మాధవి , కౌన్సిలర్లు, కో–ఆప్షన్ మెంబెర్లు, ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపు లక్ష్యంగా ప్రచారం నిర్వహించిన నాయకులు

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 20 (నేటినిజం ప్రతినిధి): ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు బలపరిచిన వేములవాడ రూరల్ మండలం బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి ఆకుల దేవరాజ్ గెలుపు లక్ష్యంగా మండలంలోని చెక్కపెల్లి గ్రామనీలో బీరువా" గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని, ఇంటింటా ప్రచారం నిర్వహించారు.

వచ్చే సెస్ ఎన్నికల్లో విద్యుత్ వినియోగదారులు దేవరాజును భారీ మెజార్టీలో గెలిపించాలని అన్నారు. ఈ ప్రచారంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి ,రూరల్ మండల అధ్యక్షులు గోస్కుల రవి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం హన్మండ్లు, రూరల్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఏష తిరుపతి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెలమ బాల్ రెడ్డి, రూరల్ మండలం రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కట్కం మల్లేశం , రూరల్ మండలం సర్పంచులు అడ్డిక జపాల్ రెడ్డి ,షేకరిజ్వాన–హుస్సేన్ , ఉపసర్పంచ్ తలారి సురేష్ – మంజుల శ్రీనివాస్ రెడ్డి, బి ఆర్ ఎస్ గ్రామ శాఖ నాయకులు బొంగురపు రాంరెడ్డి, రాజేశ్వరరావు, మెతుకు నారాయణ, తిరుపతిరావు, నేరెళ్ళ నర్సయ్య, పిడుగు మల్లారెడ్డి, గీస ఎల్లయ్య, వాసాల రాజేందర్,దాన్,ఎడపెల్లి మహేష్, తలారి రవి,నల్ల శ్రీనివాస్,ఏర్రం మల్లారెడ్డి,కడం మల్లారెడ్డి, ఎడపెల్లి రవి,విష్ణు, జక్కుల శ్రీనివాస్, సామి ఉన్నారు

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jaw ahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.